ఎమ్మెల్యే దిష్టిబొమ్మ దహనం

నవతెలంగాణ-నాంపల్లి



నాంపల్లి రెవెన్యూ డివిజన్ చేయాలంటూ గత కొద్ది రోజులుగా అఖిలపక్షాల నాయకులు డబ్బులు తీసుకుని దీక్షలు చేస్తున్నారని మునుగోడు శాసనసభ్యులు కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి తమను ఉద్దేశించి అనుచిత వ్యాఖ్యలు చేశారని, అందుకు నిరసనగా అఖిలపక్ష నాయకులు గురువారం నాంపల్లి మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో ఎమ్మెల్యే దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు, మాజీ ఎంపీపీ పూల వెంకటయ్య, తెలుగుదేశం పార్టీ అధ్యక్షురాలు మొగుదాల పార్వతమ్మ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గాదేపాక వేలాద్రి, నాంపల్లిసంజీవ, బీఎస్పీ మండలశాఖ అధ్యక్షుడు పల్లె వినోద్ కుమార్, ధర్మసమాజ్ పార్టీ మండల అధ్యక్షుడు ఇరిగి సుధాకర్ మహారాజ్, సీపీఐ మండల సహాయ కార్యదర్శి ఊరి పక్క వెంకటయ్య, గిరి స్వామి, ఎమ్మార్పీఎస్ మండలశాఖ అధ్యక్షుడు శాంతి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

యాజమాన్య పద్ధతులపై శిక్షణా కార్యక్రమం

నవతెలంగాణ-పెద్దవూర



ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం హైదరాబాద్ రాజేంద్ర నగర్ వ్యవసాయకళాశాలకు చెందిన నాబార్డు తెలంగాణ వారి సౌజన్యం తోమూడు రోజుగా నిర్వహిస్తున్న రైతు ఉత్పత్తి దారుల శిక్షణ కార్యక్రమం గురువారం రెండవ రోజు మండలంలోని లింగంపల్లిలో ఉమాశంకర్ వ్యవసాయ క్షేత్రంలో ప్రొఫెసర్ డాక్టర్ మధుబాబు రైతులకు సూచనలు, సలహాలు ఇచ్చారు. రైతు శిక్షణా శిబిరం రైతుల అధిక సంఖ్యలో తరలిరావడం సంతోషంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ పరిశోధన అధికారి డాక్టర్ మంగల్దీప్, డాక్టర్ రవీందర్ నాయక్, డాక్టర్ ఉపేందర్, ఎంపీ రెడ్డి, చైర్మెన్ సోమా కృష్ణమూర్తి, వేణు, జనారెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఫిక్స్‌డ్ వేతనం అమలు చేయకపోతే...

కేసీఆర్‌కు శంకరగిరి మాన్యాలే

- కలెక్టరేట్ ముట్టడిలో సీఐటీయూ నేతల హెచ్చరిక
- కలెక్టరేట్‌లోకి చొచ్చుకు వెళ్లేందుకు ప్రయత్నించిన
- కార్యకర్తలు, అడ్డుకున్న పోలీసులు

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్



వైద్యారోగ్య శాఖలో ప్రజలకు అనేక రకాల ఆరోగ్య సేవలందిస్తున్న ఆశా వర్కర్స్‌కు రూ.18 వేల ఫిక్స్ వేతనం అమలు చేయకపోతే కేసీఆర్ ప్రభుత్వానికి శంకరగిరి మాన్యాలు తప్పవని సీఐటీయూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు చినపాక లక్ష్మీనారాయణ, తుమ్మల వీరారెడ్డి ప్రభుత్వాన్ని హెచ్చరించారు. గత 11 రోజులుగా ఆశా వర్కర్లు నిరవధిక సమ్మె చేస్తున్న ప్రభుత్వం మొండిగా వ్యవహరిస్తున్న నేపథ్యంలో రాష్ట్ర కమిటీ మేరకు గురువారం నల్లగొండలో డైట్ కళాశాల నుండి భారీ ర్యాలీ నిర్వహించి అనంతరం కలెక్టరేట్ ముట్టడించారు. ఈ సందర్భంగా మండే ఎండల్ని సైతం లెక్కచేయకుండా ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా పోలీసులకు, సీఐటీయూ, ఆశా కార్యకర్తల మధ్యన తోపులాట జరిగింది. ఈ సందర్భంగా నిర్వహించిన సభకు యూనియన్ జిల్లా అధ్యక్షురాలు డీ.మహేశ్వరి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా లక్ష్మీనారాయణ, వీరారెడ్డిలు మాట్లాడుతూ ఆశా వర్కర్లు గత 18 సంవత్సరాల నుండి పనిచేస్తున్నారు. ప్రారంభం నుండి ఇప్పటివరకు ప్రభుత్వం నిర్వహించిన అనేక ట్రైనింగులు పొందారు. కరోనా మహమూరి కాలంలో కరోనను నియంత్రించడంలో ఆశా వర్కర్లు కీలకపాత్ర పోషించారు. డబ్ల్యూహెచ్ఓ ప్రపంచ ఆరోగ్య సంస్థ హెల్త్ గ్లోబల్ లీడర్స్ అని ఆశా వర్కర్లకు అవార్డును కూడా ప్రకటించింది. ఇన్ని పనులు నిర్వహిస్తూ పేద ప్రజలకు సేవలందిస్తున్న ఆశలకు నేటికీ వేతన నిర్ణయం చేయకపోవడం వలన ఆశా వర్కర్లు అన్యానికి గురవుతున్నారని ఆరోపించారు. ఆశల పారితోషకాలను 18వేల కు పెంచి ఫిక్స్ వేతనం నిర్ణయించాలని ప్రభుత్వం డిమాండ్ చేశారు. పారితోషికం లేని అదనపు పనులు ఆశలతో చేయించకూడదని, టీబి స్పుటం డబ్బాలను ఆశలతో మోపించే పనిని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. టీబీ, లెప్రసీ, కంటి వెలుగు తదితర పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని ప్రభుత్వాన్ని కోరారు. సమ్మె డిమాండ్లను పరిష్కరించకుండా ప్రభుత్వం అధిరించి బెదిరించి ఆశాల సమ్మెను విచ్ఛిన్నం చేయాలని చూస్తే పోరాటం మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు అవుత సైదులు, యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి తవిటి వెంకటమ్మ సీఐటీయూ జిల్లా నాయకులు పెంజర్ల



సైదులు, పోలే సత్యనారాయణ,బైరం దయానంద్, ప్రజానాట్య మండలి జిల్లా అధ్యక్షుడు నాంపల్లి చంద్రమౌళి, సీఐటీయూ జిల్లా నాయకులు భీమగాని గణేష్, ఆశ యూనియన్ జిల్లా నాయకులు రమావత్ కవిత, స్వర్ణ, విగ్నేశ్వరి, శైలి, వెంకటమ్మ, పార్వతమ్మ , జయమ్మ, పద్మ, సలీమా, సుజాత, ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

పద్మశాలీల సంక్షేమానికి కృషి

- ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

నవతెలంగాణ-చిట్యాలటౌన్



పద్మశాలీయుల సంక్షేమానికి తన వంతు కృషి చేస్తానని నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. నియోజకవర్గంలోని ప్రతి మండల కేంద్రం, పట్టణంలో పద్మశాలి కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు. చిట్యాల పట్టణంలోని భక్త మార్కండేయ పద్మశాలి సంక్షేమ సంఘం వారి స్థలంలో ప్రభుత్వ నిధులు రూ. 20 లక్షల వ్యయంతో నిర్మించనున్న పద్మశాలి కమ్యూనిటీ భవన నిర్మాణానికి మాజీ శాసనమండలి సభ్యులు చెరుపల్లి సీతారాములుతో కలిసి గురువారం ఆయన శంకుస్థాపన చేశారు. అనంతరం ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య మాట్లాడుతూ భవనానికి మరిన్ని నిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. పద్మశాలీయులు అందరూ తనకు అండగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ కోమటిరెడ్డి చిన్న వెంకట్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మెన్ జడల ఆది మల్లయ్య యాదవ్, మునిసిపల్ వైస్ చైర్మన్ కూరెల్ల లింగస్వామి, కోఆప్షన్ సభ్యులు పాటి మాధవరెడ్డి, బీఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు పొన్నం లక్ష్మయ్య, సంక్షేమ సంఘం బాధ్యులు జెల్ల మనోహర్, గంజి వెంకటేశం, కుకుడాల గోవర్ధన్, చిలుకూరి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

లింగయ్య మృతి కార్మికులకు తీరని లోటు

- చిన్నపాక లక్ష్మీనారాయణ

నవతెలంగాణ-మర్రిగూడ



మర్రిగూడ మండలం లెంకలపల్లి గ్రామానికి చెందిన గ్రామపంచాయతీ యూనియన్ మాజీ మండల అధ్యక్షులు తిప్పర్తి లింగయ్య మృతి కార్మికులకు తీరని లోటని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు చిన్నపాక లక్ష్మీనారాయణ అన్నారు. గురువారం లింగయ్య మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..లింగయ్య గత 25 సంవత్సరాలుగా గ్రామపంచాయతీ కార్మికుడిగా పనిచేస్తూ సీఐటీయూ జిల్లా నాయకులుగా కార్మికుల సమస్యల పట్ల నిరంతర పోరాటం చేసిన వ్యక్తి అని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఏర్పుల యాదయ్య ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షులు నాంపల్లి చంద్రమౌళి, మండల నాయకులు వట్టిపల్లి హనుమంతు, గుండె పూరి నరసింహ తదితరులు పాల్గొన్నారు.

చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి

- స్పోర్ట్స్ మీట్ ముగింపులో గుత్తా సుఖేందర్‌రెడ్డి

నవతెలంగాణ-మిర్యాలగూడ



చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని శాసనమండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి అన్నారు. గురువారం మిర్యాలగూడ మండలంలోని శ్రీనివాస్ నగర్‌లో బీసీ రెసిడెన్షియల్ స్కూల్‌లో స్పోర్ట్స్ మీట్ ముగింపు కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. క్రీడల్లో రాణించిన ఉద్యోగ అవకాశాలు వస్తాయని చెప్పారు. తెలంగాణ ప్రభుత్వం విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తుందన్నారు. అనంతరం బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆగ్రోస్ కార్పొరేషన్ చైర్మెన్ విజయసింహారెడ్డి, జిల్లా రైతు బంధు చైర్మెన్ చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీపీ సరళ, స్థానిక సర్పంచ్ వెంకట రమణ చౌదరి, ప్రిన్సిపల్ నర్సింహారెడ్డి, ఆర్సీఓ షాకిన, అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

పౌష్టిక ఆహారం అందించడంలో ప్రభుత్వం విఫలం

నవతెలంగాణ-మిర్యాలగూడ



ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు పౌష్టికాహారం అందించడంలో ప్రభుత్వం విఫలమైందని ఎస్ఎఫ్ఐ డివిజన్ అధ్యక్షులు మూడవత్ జగన్ నాయక్ ఆరోపించారు. గురువారం ఎస్ఎఫ్ఐ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో మండలంలోని తుంగపాడు మోడల్ పాఠశాలలో సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద, మధ్యతరగతి విద్యార్థులు చదువుకునే ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజనం కోసం తెలంగాణ ప్రభుత్వం అందించే పౌష్టికాహారం నాణ్యత లేకుండా ఉంటుందన్నారు. పేరుకు సన్న బియ్యం అయినా పురుగులు, రాళ్ళ బియ్యాన్ని సరఫరా చేస్తున్నారని ఆరోపించారు. ఈ తరుణంలో విద్యార్థులకు ఫుడ్ పాయిజన్ అయ్యే అవకాశాలు నెలకొన్నాయన్నారు. కేంద్ర లెక్కల ప్రకారం విద్యార్థినీలకు రక్తహీనతతో బాధపడుతున్నారని లెక్కలు చెబుతున్నాయని, పౌష్టికాహారం అందించేంతవరకు పోరాడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ టౌన్ కార్యదర్శి నాగేష్, కనక మోహన్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

కేటీఆర్ పర్యటనను విజయవంతం చేయాలి

- ఎమ్మెల్యే భాస్కర్‌రావు

నవతెలంగాణ-మిర్యాలగూడ



ఈనెల 10న మిర్యాలగూడలో జరిగే కేటీఆర్ పర్యటనను విజయవంతం చేయాలని ఎమ్మెల్యే నల్లమోతు భాస్కరరావు అన్నారు. గురువారం స్థానిక ఎస్సీ గార్డెన్‌లో నియోజవర్గ స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 10న మిర్యాలగూడలో మంత్రి కేటీఆర్ బహిరంగ సభలో పాల్గొంటారని, నియోజవర్గ స్థాయిలో వేలాది మంది కార్యకర్తలు ప్రజలు తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆగ్రోస్ చైర్మెన్ తిప్పన విజయ సింహారెడ్డి, మున్సిపల్ చైర్మెన్ తిరునగర్ భార్గవ్, రైతుబంధు సమితి జిల్లా అధ్యక్షులు చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి మున్సిపల్ వైస్ చైర్మెన్ కుర్ర విష్ణు, ఎంపీపీ నూకల సరళ హనుమంతరెడ్డి, డీసీఎంఎస్ వైస్ చైర్మెన్ నారాయణరెడ్డి, మార్కెట్ చైర్మెన్ బైరం బుచ్చయ్య, వీర కోటి రెడ్డి, మోసిన అలీ, హథీరాం నాయక్, బాలాజీ నాయక్, పెద్ది శ్రీనివాస్ గౌడ్, కరుణాకర్ రెడ్డి, బాబయ్య, ప్రజాపతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నేటి నుండి సీఎం బ్రేక్ ఫాస్ట్ ప్రారంభం

- జిల్లాలో ఆరు నియోజక వర్గాల్లో ప్రారంభం
- అధికారులతో సమీక్షించిన అదనపు కలెక్టర్
- హేమంత్ కేశవ్ పాటిల్

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

నేటి నుండి ప్రారంభించనున్న సీఎం బ్రేక్ ఫాస్ట్ కార్యక్రమంను జిల్లాలో విజయవంతం చేసేందుకు అన్ని ఏర్పాట్లు చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్ ఆదేశించారు. నేడు (శుక్రవారం) ప్రారంభించనున్న సీఎం బ్రేక్ ఫాస్ట్ కార్యక్రమం ఏర్పాట్లు, సన్నద్ధతపై జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు నియోజక వర్గ ప్రత్యేక అధికారులు, ఎంఈఓలు ఎంపీవోలు, మున్సిపల్ కమిషనర్‌లు, నియోజక వర్గ అర్‌డబ్ల్యుఎస్, పీఆర్‌డీఈలు, పౌర సరఫరాల డీటీలు, సీడీపీఓలు, సంబంధిత పాఠశాల హెడ్ మాస్టర్ లతో వెబెక్స్ ద్వారా సమావేశం నిర్వహించి ఆదేశాలు జారీ చేశారు. సీఎం కేసీఆర్ రంగారెడ్డి జిల్లాలో సీఎం బ్రేక్ ఫాస్ట్ కార్యక్రమం ప్రారంభిస్తారని, జిల్లాలో ఉదయం 8 నుండి 8.40 గంటల మధ్యలో ఆరు నియోజక వర్గంలలో ఎంపిక చేసిన పాఠశాలల్లో ప్రారంభించేందుకు ఎటువంటి లోటు పాట్లు లేకుండా ఏర్పాటు చేయాలని ఆయన ఆదేశించారు. జిల్లాలో నల్గొండ నియోజక వర్గం లో నల్గొండ పట్టణం పద్మ నగర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల లో,మిర్యాలగూడ నియోజక వర్గం మిర్యాలగూడ షాబు నగర్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల లో,దేవరకొండ నియోజకవర్గం లో దేవరకొండ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల లో,నాగార్జున సాగర్ నియోజక వర్గం లో అనుముల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల లో,మునుగోడు నియోజక వర్గంలో చండూర్ మండలం బంగారిగడ్డ జెడ్పీ ఉన్నత పాఠశాల లో,నకిరేకల్ నియోజక వర్గం లో నకిరేకల్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల(బాలికల) లో ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంకు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు,స్థానిక ప్రజా ప్రతినిధులను ఆహ్వానించాలని ఆదేశించారు. ఈ కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) జె.శ్రీనివాస్, జిల్లా విద్యా శాఖ అధికారి బిక్ష పతి, జిల్లా పౌర సరఫరాల అధికారి వీ.వెంకటేశ్వర్లు, జిల్లా పౌర సరఫరాల డీఎం.నాగేశ్వర రావు,తదితరులు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

నవతెలంగాణ-మిర్యాలగూడ


మిర్యాలగూడ

మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి డాక్టర్ మల్లు గౌతమ్‌రెడ్డి అన్నారు. సమస్యలు పరిష్కరించాలని గురువారం మధ్యాహ్న భోజన కార్మికులు ఎండీఓ ఆఫీస్ ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కార్మికుల డిమాండ్లను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మధ్యాహ్న భోజన కార్మిక సంఘం నాయకురాలు సైదమ్మ, టీ.దుర్గా, ఆర్. మంగమ్మ, లలితమ్మ, సరోజా, సైదమ్మ, చిట్టెమ్మ, మంగమ్మ తదితరులు పాల్గొన్నారు.


నల్లగొండ కలెక్టరేట్

నల్లగొండ కలెక్టరేట్ : తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం కార్మికులకు ముఖ్యమంత్రి గౌరవ వేతనం పెంచుతున్నట్లు ప్రకటించిన నాటి నుండి ఏరియర్స్‌తో సహా కలిపి వేతనాలు చెల్లించాలని యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి పోలే సత్యనారాయణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయం ముందు నిర్వహిస్తున్న మధ్యాహ్న భోజన పథకం కార్మికుల నిరవధిక సమ్మె గురువారానికి 8వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా కార్మికుల పట్ల ప్రభుత్వం తీరుపై కార్మికులతో కలిసి మోకాళ్లపై నిలుచొని నిరసన తెలిపి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా సహాయ కార్యదర్శి అల్లి అనురాధ జిల్లా నాయకులు దొడ్డి ఆండాలు, రమణ, దండ పుష్పలత, వేముల ఇంద్ర, బొజ్జ అలివేలు, ఏకుల మహేశ్వరి, పందుల ముత్యాలి, కత్తుల రమణమ్మ, వంగూరి బేబమ్మ, కాశమ్మ, జాకటి లక్ష్మమ్మ, కొండ రాములమ్మ, జానమ్మ, చిన్నాల వెంకటమ్మ, జడల నిర్మల, మేడి శంకరమ్మ, సింగవంగ కలమ్మ తదితరులు పాల్గొన్నారు.

తిప్పర్తిలో.. మధ్యాహ్న భోజన కార్మికులకు జీవో నెంబర్ 8 ప్రకారం పెంచిన వేతనాలు ఏరియర్స్‌తో సహా చెల్లించాలని కనీస వేతనం 26 వేల రూపాయలు నిర్ణయించాలని కార్మికులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం తిప్పర్తిలో మధ్యాహ్న భోజన కార్మికులు ఎనిమిదవ రోజు నిరవధిక సమ్మె సందర్భంగా మాట్లాడారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ (సిఐటియు) మండల కార్యదర్శి పోలగోని యాదమ్మ, ఉమాదేవి, రుతమ్మ, బిక్షవమ్మ, రేణుకా, స్వప్న, పద్మ, వెంకటమ్మ, ప్రమీల, పిచ్చమ్మ, కౌసల్య, కలమ్మ, ఇంద్రమ్మ, నర్సమ్మ, అనసూయ, మల్లమ్మ, లక్ష్మి, లింగయ్య, తదితరులు పాల్గొన్నారు.

చండూర్ : మధ్యాహ్న భోజన కార్మికులకు జీవో నెంబర్ 8 ప్రకారం పెంచిన వేతనాలు ఏరియర్స్‌తో సహా చెల్లించాలని, కనీస వేతనం రూ.26 వేలు నిర్ణయించాలని సీఐటీయూ జిల్లా నాయకులు జెర్రిపోతుల ధనంజయగౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం చండూరులో మధ్యాహ్న భోజన కార్మికుల నిరవధిక సమ్మె ఎనిమిదవ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ (సిఐటియు) మండల కార్యదర్శి ముత్తవాని, పల్లె కవిత, సీత యాదమ్మ, ఇరిగి యాదమ్మ, రాములమ్మ, కట్ట ఇందు, మద్ది లక్ష్మమ్మ, సుగుణమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఉత్సవాలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి

- ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్



ఉర్సు ఉత్సవాలలో అన్ని మతాల వాళ్ళు కలిసి పాల్గొంటారని ఎవరికీ ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఉత్సవాలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి ఆదేశించారు. గురువారం ఉర్సు కమిటీ అధ్యక్షులు, నల్లగొండ శాసనసభ్యులు కంచర్ల భూపాల్‌రెడ్డి అధ్యక్షతన లతీఫ్ సాబ్ గుట్ట మెట్ల వద్ద నిర్వహించిన సమావేశంలో తీసుకోవలసిన జాగ్రత్తలు, శానిటేషన్, లైటింగ్, ట్రాఫిక్ క్రమబద్ధికరణ తదితర అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడాచరు. నవంబర్ రెండో తేదీ సాయంత్రం 5:30 గంటలకు మదీనా మస్జిద్ నుండి గంధం ఊరేగింపు ప్రారంభమయ్యి నెలరోజుల పాటు ఉరుసు ఉత్సవాలు కొనసాగుతాయని తెలిపారు. ముఖ్యంగా శానిటేషన్, లైటింగ్ విషయాలలో సంబంధిత అధికారులు జాగ్రత్త వహించాలని కోరారు. అదేవిధంగా లతీఫ్ సాబ్ గుట్టపైకి ఘాట్ రోడ్డు, ఇక్కడే షాది ఖానా ఏర్పాటు, మిగిలిన 200 మెట్లు పూర్తి చేయటం, విద్యులైన్ను మార్చడం త్వరలోనే పూర్తి చేస్తామని, తక్షణం అవసరమయ్యే అన్ని పనులు పూర్తిచేయాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. అదేవిధంగా ప్రత్యేకంగా ముస్లింల కోసం 1000 ఇండ్లతో ప్రత్యేక కాలనీ ఏర్పాటు చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ మందడి సైదిరెడ్డి, తహసీల్దార్ శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ కేవీ.రమణాచారి, ఎలక్ట్రిసిటీ మున్సిపాలిటీ సంబంధించిన డీఈలు, వన్ టౌన్ ట్రాఫిక్ సిఐలు, స్థానిక కౌన్సిలర్ నవీన్ గౌడ్, ఎంఐఎం నాయకులు రజియోద్దీన్, అహ్మద్ కలీం, సీపీఐ(ఎం) నాయకులు హసీం, ఉర్సు కమిటీ వైస్ ప్రెసిడెంట్లు సయ్యద్ జాఫర్, కాజా గౌస్ మొయిద్దీన్, హాశిం, కార్యదర్శి చాంద్, కో ఆప్షన్ సభ్యులు జమాల్ ఖాద్రి,. మతవల్లీలు,. రషీద్ ఖాద్రి, సమీ ఖాద్రి, సల్మాన్ ఖాద్రి, తదితరులు పాల్గొన్నారు.



పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

నవతెలంగాణ-నకిరేకల్

నకిరేకల్ పట్టణంలో స్థానిక ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య పలు అభివృద్ధి పనులకు గురువారం శంకుస్థాపన చేశారు. రూ. 4.64 కోట్లతో కాలం వారికుంట మినీ ట్యాంక్ బండ్‌పై ప్రహరీ నిర్మాణానికి, రూ.20 లక్షలతో నిర్మిస్తున్న పీఆర్ ఉప కార్య నిర్వాహక భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఆయన వెంట మునిసిపల్ చైర్మెన్ రాచకొండ శ్రీనివాస్ గౌడ్, జెడ్పీటీసీ మాద ధనలక్ష్మి నగేష్‌గౌడ్, వైస్ చైర్మెన్ మురారిశెట్టి ఉమారాణి కృష్ణమూర్తి, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

అధ్యాపకుల నిరసనకు మద్దతుగా తరగతులు బహిష్కరించిన విద్యార్థులు

నవతెలంగాణ-నార్కట్‌పల్లి



ఎంజీ యూనివర్సిటీలో కాంట్రాక్ట్ అధ్యాపకులు రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేస్తూ చేపట్టిన సాధన సమ్మెకు మద్దతుగా విద్యార్థులు స్వచ్ఛందంగా రెండవ రోజు గురువారం తరగతులను బహిష్కరించారు. దీక్ష శిబిరం వద్ద అధ్యాపకులకు మద్దతుగా సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా ప్రతినిధులు మాట్లాడుతూ న్యాయమైన తమ అధ్యాపకుల డిమాండ్‌ను మన్నించి ప్రభుత్వం క్రమబద్ధీకరించాలని డిమాండ్ చేశారు. అంతర్జాతీయ ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఎంజీయూలో కాంట్రాక్ట్ ప్రాతిపదిక పనిచేసి పదవి విరమణ పొందిన అధ్యాపకుడుడా కేవీ. శశిధర్‌ను సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొట్లాడి సాధించుకున్న తెలంగాణలో ఆధునిక బానిసత్వం కాంట్రాక్ట్ వ్యవస్థ కొనసాగటం అమానవీయం అన్నారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ బాధ్యులు దయాకర్, అభినవ్, స్వేరో ప్రతినిధి ఆదర్శ్, గిరిజన విద్యార్థి సంఘం ప్రతినిధి రాజు, కుమార్, ఆదివాసి విద్యార్థి సంఘం ప్రతినిధి రమేష్ తదితర విద్యార్థులు అధ్యాపకులు పాల్గొన్నారు.

'డాన్ బోస్కో కళాశాలలో స్పోర్ట్స్ అకాడమీ ఏర్పాటు'

నవతెలంగాణ-చండూరు



స్థానిక డాన్ బోస్కో జూనియర్ కళాశాలలో స్పోర్ట్స్ అకాడమీ ఏర్పాటు చేసినట్లు ఫాదర్ బాల శౌరిరెడ్డి తెలిపారు. గురువారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కళాశాలలో జాతీయ, అంతర్జాతీయ స్పోర్ట్స్‌కు సంబంధించిన, విషయాలలో ట్రైనింగ్ ఇస్తున్నట్లు తెలిపారు. చండూరు మండల ప్రజలే కాక పరిసర ప్రాంతాల విద్యార్థులు, యువకులు కళాశాలలో ఇస్తున్న ట్రైనింగ్ పొందాలని, అతి తక్కువ ఫీజు 1500 రూపాయలతో ట్రైనింగ్ ఇస్తున్నామన్నారు. ఈ అవకాశాన్ని అందరు వినియోగించుకోవాలని కోరారు. అకాడమీ ద్వారా వాలీబాల్, క్రికెట్, టేబుల్ టెన్నిస్, తో బాల్, కోకో, అథ్లెటిక్స్, కరాటే, టైక్వాండో, రెఫరీ షఉటింగ్, కబడ్డీ, ఫుట్బాల్, వంటి క్రీడల్లో పూర్తిగా అనుభవం చెందిన కోచ్లచే ట్రైనింగ్ ఇస్తున్నట్లు తెలిపారు. ఈ క్రీడల్లో నాలుగో తరగతి విద్యార్థులు నుండి ఇంటర్మీడియట్ వరకు విద్యార్థులు ట్రైనింగ్ తీసుకోవచ్చని తెలిపారు. మల్లెపల్లి డాంబస్కో, ఐటిఐ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ కిషోర్ ఫాదర్ మాట్లాడుతూ యువతి యువకులకు ఏమి ఇష్టపడతారు మనం గ్రహించి వారిని ఆయా రంగాలలో ప్రోత్సహించాలని అన్నారు. స్పోర్ట్స్‌లలో ఒక టీంగా ఉండి గెలుపొందిన విద్యార్థులకు, నాయకత్వ లక్షణాలు అలవాటు పడతాయని తెలిపారు. జాతీయ అంతర్జాతీయ స్థాయిలో స్పోర్ట్స్‌లో విజయాలు సాధించిన విద్యార్థులు డాన్ బోస్కో కళాశాలకు, చెందిన వారని చెప్పారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు వినోద్ కుమార్, రమేష్, మహమూద్, కిరణ్ కుమార్, కోచ్ నాని తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ నిర్ణయాల పట్ల నిరసన

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

పదోన్నతులతో కూడిన బదిలీలు చేపట్టాలని, ఐఆర్ 15 శాతం చెల్లించాలని కోరుతూ డీటీఎఫ్ ఆధ్వర్యంలో గురువారం డిఇఓ కార్యాలయం ముందు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా డిటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఏం. సోమయ్య మాట్లాడుతూ ఐఆర్‌ను 5 శాతం నుండి 15 శాతానికి పెంచాలని, కోర్టులో ఉన్న సమస్యలను పరిష్కారం చేసి పదోన్నతులతో కూడిన బదిలీలు చేపట్టాలని డిమాండ్ చేశారు. బదిలీలు పొందిన స్కూల్ అసిస్టెంట్లను వెంటనే రిలీజ్ చేయాలని, ఐఎఫ్ఎమ్ఎస్ లో ఉన్న అన్ని రకాల బిల్లులను మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కుర్షిద్ మియా, పి. వెంకులు, జిల్లా కమిటీ సభ్యులు ఏడుకొండలు,వీరయ్య, వెంకటేశ్వర్లు, అంజయ్యవివిధ మండలాల బాధ్యులు విజయ్ కుమార్, లక్ష్మయ్య, జగతి, రాజు, లింగస్వామి, పుష్పలత, ఫరోజ్, తదితరులు పాల్గొన్నారు.

సమస్యలను పరిష్కరించాలని వినతి

నవతెలంగాణ-చిట్యాలటౌన్

మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో చిట్యాల పట్టణ కేంద్రంలో గతవారం రోజుల నుంచి సమ్మె చేస్తున్న చిట్యాల, నార్కట్‌పల్లి మండలాల వర్కర్లు గురువారం నకిరేకల్ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య, చిట్యాల మున్సిపల్ చైర్మెన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డికి తమ డిమాండ్లు పరిష్కరించాలని వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య మాట్లాడుతూ వర్కర్ల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి సాధ్యమైనంత త్వరగా పరిష్కారం చేయడానికి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు నారబోయిన శ్రీనివాసులు, యూనియన్ నాయకులు మేడి హంస, బొబ్బిళ్ళ అరుణ జ్యోతి, బి సునీత, పట్టి కృష్ణమ్మ ,హేమలత, కే అండాలు, వసంత, నోముల విజయ, ఆవుల అనసూయ, అలివేలు, అంతటి పద్మ, జిట్టవాని, గాద జయమ్మ, మేడికలమ్మ తదితరులు పాల్గొన్నారు.

వర్కాల మారయ్యకు నివాళులు

నవతెలంగాణ-నకిరేకల్

మండలంలోని వల్లభాపురం గ్రామానికి చెందిన వర్కాల మారయ్య అనారోగ్యంతో మృతి చెందారు. గురువారం జెడ్పీటీసీ మార ధనలక్ష్మి నగేష్‌గౌడ్ మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆమె వెంట బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు బీమానబోయిన ప్రదాద్, సీనియర్ నాయకులు మాధ లక్ష్మి నారాయణ, మాజీ సర్పంచ్ బీమనబోయిన వెంకటేశ్వర్లు, అంబటి శ్రీను ఉన్నారు.

మధ్యాహ్న భోజన కార్మికుల వినూత్న నిరసన

నవతెలంగాణ-పెన్‌పహాడ్

తమ సమస్యలు పరిష్కరించాలని మండల కేంద్రంలో మధ్యాహ్న భోజనం కార్మికులు చేస్తున్న సమ్మె గురువారం 8వ రోజుకు చేరుకున్న సందర్భంగా కార్మికులు కళ్ళకు గంతలు కట్టుకొని నిరసన తెలిపారు.ఈ సందర్భంగా పెండింగ్ వేతలనాలను విడుదల చేయాలని నినాదాలు చేస్తూ నిరసన తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆ సంఘం మండల అధ్యక్షురాలు చెరుకుపల్లి ధనలక్ష్మి, ఆమని, కార్మికులు శ్రావణి, వెంకటలక్ష్మి, భారతి, సుజాత, ధనమ్మ నాగమ్మ, జ్యోతి, మాధవి, యల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.



24 గంటల విద్యుత్‌సరఫరా చేయాలని రైతుల ధర్నా

నవతెలంగాణ-గరిడేపల్లి

మండలంలోని గరిడేపల్లి గ్రామంలోని కరెంటు సబ్‌స్టేషన్ ఎదుట బుధవారం 24 గంటల పాటు విద్యుత్‌ను సరఫరా చేయాలని కోరుతూ రైతులు ధర్నా చేశారు.ఈసందర్భంగా పలువురు రైతులు మాట్లాడుతూ విద్యుత్ కోతలు విధించడం వలన, పొలాలు పొట్ట దశలో ఉండి ఎండిపోతున్నాయన్నారు.తద్వారా రైతులకు నష్టం జ.రుగుతుందని తెలిపారు.ప్రభుత్వం వెంటనే స్పందించి 24 గంటల విద్యుత్‌ను సరఫరా చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో అంజన్‌రెడ్డి, సీతా రాంరెడ్డి, పగిడిమర్రి రంగనాథ్, బచ్చులకూర కృష్ణ, పెండ ముత్యాలుగౌడ్ పాల్గొన్నారు.





లింగాల కనకదుర్గ ఆలయ నూతన కమిటీ ప్రమాణ స్వీకారం

నవతెలంగాణ-పెన్‌పహాడ్

మండలపరిధిలోని లింగాల గ్రామంలోని శ్రీ కనకదుర్గ ఆలయ నూతన కమిటీ గ్రామ సర్పంచ్ మామిడి వెంకన్న, పురోహితులు ఇరువంటి సత్యనారాయణ శర్మ మరియు గ్రామ పెద్దల ఆధ్వర్యంలో గురువారం ప్రమాణ స్వీకారం చేశారు. కాగా కమిటీ చైర్మెన్ కేశిరెడ్డి కోటిరెడ్డి, ఉపాధ్యక్షులుగా నలపు వెంకటేశ్వర్లు, ప్రధానకార్యదర్శిగా మామిడి అరవింద్, సహాయ కార్యదర్శిగా రణపంగ దుర్గయ్య, కోశాధికారిగా ఏసురాజు దుర్గయ్య, గౌరవ సలహాదారులుగా మామిడి శ్రీనివాస్, దాచేపల్లి భరత్ కమిటీ సభ్యులుగా మామిడి చంద్రం, గార్లపాటి వెంకటరెడ్డి, కొన్నే ఆంజనేయులు, పాల్వాయి ప్రభాకర్, లోడంగి వెంకటేశ్వర్లు, బట్టిపల్లి సైదులు మదరబోయిన వినోద్, నూకల వెంకటేశ్వర్లు, కైరోజు ఆంజనేయులు దూదిపాల కోటయ్య, సలిగంటి అంజయ్య, రణపంగ వెంకన్నలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఈ కార్యక్రమంలో శివాలయ కమిటీ చైర్మెన్ దాచేపల్లి సుధాకర్, గ్రామ పెద్దలు నల్లపు శ్రీనివాస్ గార్లపాటి మల్లారెడ్డి, జగన్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, రంగారెడ్డి, నర్సిరెడ్డి, లక్ష్మీ నరసయ్య ,బత్తిని అశ్వద్ధామ, కొనే వెంకన్న ,గుండు మణిదీప్, సుంకరి నరేష్ దాచేపల్లి జనార్దన్ పాల్గొన్నారు.

అల్వాల్‌పురం జీపీ కార్యాలయం ప్రారంభం

నవతెలంగాణ-కోదాడరూరల్

మండలపరిధిలోని అల్వాల్ పురం గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రామపంచాయతీ కార్యాలయాన్ని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తానన్నారు.కార్యకర్తలు తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టే పథకాలను గ్రామ గ్రామాన ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. అనంతరం బతుకమ్మ చీరలను పంపిణీ చేశారు. ముందుగా తమ్మర గ్రామంలో నూతనంగా నిర్మించిన పశువైద్యశాలను ఎమ్మెల్యే ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ చింతా కవిత రాధారెడ్డి, సర్పంచ్ మీసాలశోభారాణి, ఉపసర్పంచ్ పోతుగంటి ఆదినారాయణ, ఎంపీడీవో విజయశ్రీ, ఏఈ రాము, కార్యదర్శులు జానీపాషా, వెంకటనారాయణ, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

సైదమ్మ కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ-పెన్‌పహాడ్

మండలంలోని నాగులపహాడ్ గ్రామనికి చెందిన మాజీ జవాన్, కాంగ్రెస్ నాయకులు ఏపూరి నగేష్ తల్లి సైదమ్మ ఇటీవల మృతి చెందగా ఆ పార్టీ మండల నాయకులు బచ్చుపల్లి నాగేశ్వరరావు గురువారం వారి స్వగృహానికి విచ్చేసి ఆమె చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండలి పిచ్చయ్య, దామోదర్‌రెడ్డి, గోపాలరెడ్డి, శ్రీను,జగ్గారెడ్డి, రాంరెడ్డి, వెంకన్న, ఇంద్రయ్య, అలెందర్, పాల్గొన్నారు.

కానిస్టేబుల్ ఉద్యోగం సాధించిన అబ్దుల్ ఫరీద్

నవతెలంగాణ-కోదాడరూరల్



కానిస్టేబుల్ ఉద్యోగ ఫలితాల్లో పట్టణంలోని శ్రీ సాయి కోచింగ్ సెంటర్ నుండి షేక్ అబ్దుల్ ఫరీద్ ఉద్యోగం సాధించినట్లు కోచింగ్ సెంటర్ డైరెక్టర్ అనంతారపు కృష్ణయ్య గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.అబ్దుల్ ఫరీద్ పట్టణం లోని మాతా నగర్ కు చెందిన దినసరి కూలీ పీర్ సాహెబ్ కుమారుడు. పీర్ సాహెబ్ దంపతులు కష్టపడి చదివించారు పట్టణంలోని శ్రీ సాయి కోచింగ్ సెంటర్ లో ప్రత్యేక శిక్షణ ఇప్పించారు.ఈ సందర్భంగా ఉద్యోగం సాధించిన అబ్దుల్ ఫరీద్ ను సాయి కోచింగ్ సెంటర్ డైరెక్టర్ అనంతరపు కృష్ణయ్య, ఆత్మీయులు బంధువులు అందరూ అభినందించారు.

దరఖాస్తులకు ఆహ్వానం

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

2023-24వ విద్యాసంవత్సరం నూతన, రెన్యువల్ ప్రీమెట్రిక్ ఉపకార వేతనం ఆన్‌లైన్ దరఖాస్తు చేసుకునేందుకు అవకాశం కల్పించామని జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి కే.శంకర్ గురువారం ఒక ప్రకటనలోపేర్కొన్నారు.జిల్లా లో గల ప్రభుత్వ ఏయిడెడ్, కేజీబీవీ మోడల్ స్కూల్స్ జిల్లా పరిషత్ మండల పరిషత్ ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలలో విద్య నభ్యసిస్తున్న గిరిజన విద్యార్థిని విద్యార్థులు ఉపకార వేతనాల కోసం అంతర్జాల వెబ్సైట్ www.telang anaepass. cgg.gov.in లో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.దరఖాస్తు చేసుకోని వారికి ఉపకార వేతనాలు మంజూరు చేయబడవన్నారు.

బీసీబంధు చెక్కులు అందజేత

నవతెలంగాణ-అర్వపల్లి



మండలంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ మన్నే రేణుక లక్ష్మీనర్సయ్యయాదవ్, జెడ్పీటీసీ దావుల వీర ప్రసాద్ యాదవ్ చేతుల మీదుగా లబ్దిదారులకు బీసీబంధు చెక్కులను, మండలంలోని 17 గ్రామ పంచాయతీలో పాఠ శాలలకు క్రీడాసామగ్రి అందజేశారు.ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతి నిధులు, వివిధ గ్రామాల ఎంపీటీసీలు రాచకొండ గీత సురేష్,గంట సుమలత పాల్గొన్నారు.

ట్రాక్టర్ ఇంజన్ పై నుండి జారిపడి వ్యక్తి మృతి

నవతెలంగాణ-తిరుమలగిరి

తిరుమలగిరి మండలం లో గురువారం ఉదయం 3:30 గంటలకు తిరుమలగిరి గ్రామస్తుడైన చీమల కుమార్ తండ్రి సోమయ్య (30) తన ట్రాక్టర్‌ను నడుపుకుంటూ వ్యవసాయ పనిముట్లు తేవడానికి వెళ్తుండగా నందాపురం గ్రామ శివారులోకి వెళ్లేసరికి ప్రమాదవశాత్తు ట్రాక్టర్ ఇంజన్‌పై నుండి జారిపడడంతో గాయాలపాలై మృతి చెందాడు.మృతుని భార్య చీమల లావణ్య ఫిర్యాదు మేరకు ఎస్సై శివకుమార్ కేసు దర్యాప్తు చేస్తున్నారు.మృతునికి ముగ్గురు కూతుళ్ల ఉన్నారు.

బతుకమ్మ చీరలు పంపిణీ

నవతెలంగాణ-తిరుమలగిరి

పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో గురువారం మహిళలకు మున్సిపల్ చైర్‌పర్సన్ పోతరాజు రజిని రాజశేఖర్ బతుకమ్మ చీరలను పంపిణీ చేశారు.యువకులకు స్పోర్ట్స్ కిట్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ దండు శ్రీనివాస్, కౌన్సిలర్ కుదురుపాక శ్రీలత రాములు,మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



యాదవుల పక్షపాతి ముఖ్యమంత్రి కేసీఆర్

- బీఆర్ఎస్ హయాంలోనే పెద్దగట్టు ఆలయానికి గుర్తింపు
- రూ.50 లక్షల వ్యయంతో నిర్మించనున్న రాజా గోపురాలకు శంకుస్థాపన చేసిన మంత్రి

నవతెలంగాణ-చివ్వెంల

యాదవుల ఆరాధ్య దైవం పెద్దగట్టు పై కోలువై ఉన్న లింగమంతుల స్వామి ఆలయం నూతన శోభను సంతరించుకోనుంది. 2014 నుండి పెద్దగట్టు అభివృద్ధిపై ప్రత్యేక దూరి దృష్టి సారించిన సూర్యాపేట శాసనసభ్యులు రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి కోట్లాది రూపాయలతో ఆలయ అభివృద్ధి కి కృషి చేస్తున్నారు. తాజాగా ఆలయ రాజగోపురాల నిర్మాణం కోసం 50 లక్షల వ్యయం తో చేపట్టబోయే పనులకు గురువారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ యాదవుల పక్షపాతి ముఖ్యమంత్రి కేసీఆర్ అని అన్నారు. యాదవుల సంక్షేమం కోసం కెసిఆర్ చేపట్టిన గొర్రెల పంపిణీ పథకం మాంసం ఉత్పత్తిలో తెలంగాణ రాష్ట్రాన్ని నెంబర్ వన్ గా ఉంచిందన్నారు. గత పాలకుల హయాంలో ఏనాడు పెద్దగట్టు ఆలయాన్ని పట్టించుకున్నది లేదన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీ బడుగుల లింగయ్యయాదవ్, పెద్దగట్టు చైర్మెన్ కోడి సైదులు యాదవ్, సత్యనారాయణ పిల్లై, కౌన్సిలర్ లక్ష్మీ మకట్‌లాల్, భాషామియా, బత్తుల జానీ లక్ష్మీయాదవ్,బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి వై.వీ, రామగిరి నగేష్, వైస్‌ఎంపీపీ జీవన్‌రెడ్డి, జిల్లా నాయకులు గుర్రం సత్యనారాయణరెడ్డి, ఉప్పల ఆనంద్, మాజీ చైర్మెన్ మద్ది శ్రీనివాస్ యాదవ్, కాచం శ్రీనివాస్, జటంగి వెంకటేశ్వర్లు, కాచం రాము, పచ్చిపాల అనిల్, సుంకరి శ్రీనివాస్, గుట్టేటి సైదులు యాదవ్, భీమన్నబోయిన యాదగిరి, మెంతబోయిన నాగయ్య తదితరులు పాల్గొన్నారు.



ఆశావర్కర్లకు ఫిక్స్‌డ్ వేతనం రూ.18 వేలివ్వాలి

- సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

ఆశా వర్కర్లకు ఫిక్స్‌డ్ వేతనం నెలకు రూ.18 వేలివ్వాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.గురువారం ఆశావర్కర్లు వందలాది మంది సీఐటీయూ ఆధ్వర్యంలో సూర్యాపేట కలెక్టర్ కార్యాలయం ముట్టడి నిర్వహించారు.ఈ సందర్భంగా ఉధృతం వాతావరణం నెలకొంది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 18 ఏండ్ల నుండి గ్రామీణ, అర్బన్ ప్రాంతంలో పారితోషికం పేరుతో పనిచేస్తూ ఇప్పుడు టీబీ,మలేరియా, లెప్రసి, ఇతర పనులన్ని చేస్తున్నా పారితోషికం పేరుతో వెట్టి చేయించుకుంటున్న ప్రభుత్వానికి జాలి లేకపోవడం దారుణమన్నారు.సమయపాలన లేకుండా పని చేస్తున్న ఆశాలకు కరోనాకాలంలో ప్రాణాలు లెక్కచేయకుండా ప్రజల ప్రాణాలు కాపాడిన ఆశాలకు పెండింగ్ బిల్లులు, ప్రసూతి సెలవులు ఇవ్వాలనికోరారు. 32 రకాల రికార్ట్స్ ప్రింట్ చేసి ప్రభుత్వమే స్వయంగా ఇవ్వాలని, ప్రభుత్వ వైద్యశాల గర్భిణులను తీసుకొస్తున్న ఆశాలకు విశ్రాంతి గదులు ఏర్పాటు చేయాలని, ప్రమాదబీమా, రిటైర్మెంట్ బెనిఫిట్స్ రూ.5లక్షలివ్వాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వ పథకాలు వర్తింపజేయాలన్న డిమాండ్స్‌తో అదనపు కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఎం.రాంబాబు,జిల్లా కమిటీ సభ్యులు యాకుబ్, సాయికుమార్, శ్రామిక మహిళా జిల్లా కన్వీనర్ చెరుకు యాకలక్ష్మీ, ఆశావర్కర్ల సంఘం జిల్లా అధ్యక్షురాలు కవిత, రాణి,హుస్సేనీ, ఉమా, నాగమ్మ, రజని, త్రివేణి,తదితరులు పాల్గొన్నారు.



ఎంపీ ఉత్తమ నిధులతో నియోజకవర్గంలో మౌలిక సదుపాయాలు

నవతెలంగాణ-కోదాడరూరల్

ఎంపీ ఉత్తమ్ కుమార్ రెడ్డి నిధులతో నియోజకవర్గంలో గ్రామాల్లో పట్టణాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేశామని మాజీ ఎమ్మెల్యే పద్మావతి ఉత్తమ్ అన్నారు. గురువారం పట్టణంలోని 19వ వార్డులో ఎంపీ ఉత్తమ్ కుమార్ రెడ్డి నిధుల నుండి మంజూరైన రూ.7.50 లక్షల వ్యయంతో నిర్మిస్తున్న సీసీరోడ్డు పనులకు ఆమె శంకుస్థాపన చేసి మాట్లాడారు. మున్సిపాలిటీలో పలు వార్డుల్లో సీసీరోడ్లకు,డ్రయినేజీలకు ఎంపీ నిధులు మంజూరు చేశారన్నారు. నియోజకవర్గ అభివృద్ధికి ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ప్రత్యేక శ్రద్ధ పెట్టారన్నారు.కాంగ్రెస్ మేనిఫెస్టోలోని 6 గ్యారంటీ స్కీములను కార్యకర్తలు, నాయకులు ప్రజల్లో ప్రచారం చేయాలన్నారు.పట్టణంలో నెలకొన్న సమస్యలను పరిష్కరిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ కొల్ల ప్రసన్నకోటిరెడ్డి,మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ కందుల కోటేశ్వరరావు, కౌన్సిలర్లు గంధంయాదగిరి, బ్రహ్మారెడ్డి, రామచంద్రయ్య, వెంకటరెడ్డి, బాలాజీనాయక్,నరేష్‌నాయక్, పాలేటి నాగేశ్వరరావు పాల్గొన్నారు.



ఆయిల్‌ఫామ్ సాగుతో నెలానెలా ఆదాయం పొందొచ్చు



అర్వపల్లిలో..

నవతెలంగాణ-అర్వపల్లి

నీటివసతి ఉన్న రైతులు ఆయిల్‌ఫామ్ తోటల సాగు చేసి నెలానెలా ఆదాయం పొందవచ్చునని వ్యవసాయ విస్తరణ అధికారి ఎస్.శోభ అన్నారు.కొత్తగూడెం గ్రామంలో రైతు అవగాహనా సదస్సు నిర్వహించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందించే రాయితీలను ఉపయోగించుకొని రైతులు ఆయిల్‌ఫామ్ తోటలను సాగు చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో పతంజలి ఆయిల్‌ఫామ్ కంపెనీ ప్రతినిధి రంగు ముత్యంరాజు, రైతులు రామసాని శేఖర్,ఎడ్ల శ్రీనివాస్‌రెడ్డి, ఉప్పల్‌రెడ్డి, కుంభం జాని, కొండల్‌రెడ్డి, రాజు,అలవేలు,కరుణ పాల్గొన్నారు.

కోదాడరూరల్ : ఆయిల్‌ఫామ్ పంట సాగుపై చిమిర్యాల గ్రామ రైతువేదికలో మండల వ్యవసాయ అధికారి పాలెం రజని రైతులకు గురువారం అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు వరికి ప్రత్యామ్నాయంగా ఆయిల్‌ఫామ్ సాగుపై దృష్టి సారించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఏఈఓ ఝాన్సి, సర్పంచ్ కొండ శైలజ, ఆయిల్‌ఫామ్ అధికారి వెంకటేష్ , రైతు సంఘం కోఆర్డినేటర్ రాంచందర్ ,గ్రామ రైతులు పాల్గొన్నారు.



పట్టణ అభివృద్ధికి కృషి చేస్తా

నవతెలంగాణ-కోదాడరూరల్

పట్టణ అభివృద్ధి కృషి చేస్తానని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు.గురువారం పట్టణంలోని 35,14, 18 వార్డులో కోట్ల రూపాయలతో చేపడుతున్న అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ శంకుస్థాపన చేశారు. అనంతరం 100 కేవీ ట్రాన్స్‌ఫారాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూపట్టణాల్లో,గ్రామాలలో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేసానని తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్లు మేదర లలిత, టిఆర్ఎస్ పార్టీ నాయకులు సూర్యదేవర మాదవి, బత్తుల ఉపేందర్, మల్లు జగన్నాథరెడ్డి, ఉప్పగండ్ల శ్రీనివాసరావు, ప్రకాష్ రెడ్డి, సత్యనారాయణ, పొందూరి కార్తీక్, రాయల శ్రీను, వీరయ్య, శ్రీనివాస్, చంద్రకళ, కొమ్మ కుమారి తదితరులు పాల్గొన్నారు.

మోతెకు చేరిన బతుకమ్మ చీరలు

నవతెలంగాణ-మోతె

రాష్ట్ర ప్రభుత్వం ప్రతి సంవత్సరం దసరా పండుగ సందర్భంగా మహిళలకు ఇచ్చే బతుకమ్మ చీరలు మంగళవారం మండలపరిషత్ కార్యాలయానికివచ్చాయి.బుధవారం ఎంపీడీఓ వెంకటాచారి ఆయా గ్రామాల సర్పంచులకు పంపిణీ చేశారు.

మహేందర్‌నాయక్‌కు నివాళులు

నవతెలంగాణ-తిరుమలగిరి

మండలం తాటిపాముల గ్రామంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ధరావత్ మహేందర్‌నాయక్ అనారోగ్యంతో మరణించడంతో ఆయన పార్థివదేహానికి ఆ పార్టీ మండల అధ్యక్షులు సంకేపల్లి రఘునందన్‌రెడ్డి పూలమాలలేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో తాటిపాముల గ్రామ సర్పంచ్ ఎర్రశ్రీనివాస్, నాయకులు కారుపోతులఅంజయ్య, శ్రీను, ఎల్లయ్య నరేష్, కొమ్మిడి కిషోర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బహుజన విప్లవ వీరుడు సర్వాయి పాపన్నగౌడ్

నవతెలంగాణ-నాగారం

బహుజన విప్లవ వీరుడు సర్వాయి పాపన్నగౌడ్ అని తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ అన్నారు.గురువారం నాగారం మండల పరిధిలోని మామిడిపల్లి గ్రామంలో ఏర్పాటుచేసిన సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ విగ్రహాఆవిష్కరణ కార్యక్రమంలో ఆయన పాల్గొని విగ్రహవిష్కరణ చేసి పూలమాలలేసి నివాళులర్పించారు..ఈ



కార్యక్రమంలో బీసీ సంక్షేమ శాఖ ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి బుర్ర వెంకటేశంగౌడ్, ఐఏఎస్ గీత కార్పొరేషన్ సొసైటీ రాష్ట్ర చైర్మెన్ పల్లె రవికుమార్‌గౌడ్,జెడ్పీ చైర్‌పర్సన్‌గుజ్జదీపికాయుగంధర్‌రావు, బీసీ సంక్షేమసభ్యులు కోతి కిషోర్‌గౌడ్,జెడ్పీ వైస్‌చైర్మెన్ గోపగాని వెంకట్ నారాయణగౌడ్,గుండగాని అంబయ్యగౌడ్, పొదిల రమేష్, సత్తిరెడ్డి,తెలంగాణ గౌడ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు మొల్కపురి శ్రీకాంత్‌గౌడ్,బీఆర్ఎస్ మండల అధ్యక్షులు కల్లెట్లపల్లి ఉప్పలయ్య చిల్లర చంద్రమౌళి, మంచినీళ్ల మహేందర్, సర్పంచ్ బిల్లా పుష్ప,మాల సత్తిరెడ్డి,మహేష్, కిరణ్, శ్రీను, యాదగిరి ,వెంకన్న పాల్గొన్నారు.

సాగర్ నీటిని విడుదల చేయాలని ధర్నా

నవతెలంగాణ-నేరేడుచర్ల

సాగర్ నీటి విడుదల చేయాలని బీజేపీ కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో రైతులు ధర్నా నిర్వహించారు.ఈ కర్యాక్రమంలో కిసాన్ మోర్చ అధ్యక్షులు తాళ్ల నరేందర్ రెడ్డి, పార్శనబోయిన సత్యం,మండల, పట్టణ అధ్యక్షులు పార్తనబోయిన విజయ్ కుమార్, సంకలమద్ది సత్యనారాయణరెడ్డి, స్టేట్ కౌన్సిల్ మెంబర్ బాల వెంకటేశ్వర్లు, పాలకవీడు మండల అధ్యక్షులు గుండ్రెడ్డి విజయభాస్కర్ రెడ్డి, మరియు పట్టణ మండల ఉపాధ్యక్షులు జూలూరి అశోక్, పల్లెపంగ వీరబాబు, కొప్పుల రాంరెడ్డి, ప్రధాన కార్యదర్శులు కొణతం నాగిరెడ్డి పాల్గొన్నారు.



ప్రతిభ చూపితే ఉద్యోగ అవకాశాలు

నవతెలంగాణ-కోదాడరూరల్

విద్యార్థులు కష్టపడి చదివి ప్రతిభ చూపితే తప్పనిసరిగా ఉద్యోగ అవకాశాలు వస్తాయని బాపూజీ శాఖ గ్రంథాలయ చైర్మెన్ షేక్ రహీమ్ అన్నారు.గురువారం పట్టణంలోని గ్రంథాలయంలో బుధవారం వెలువడిన పోలీస్ కానిస్టేబుల్ పరీక్ష ఫలితాల్లో పోటీ పరీక్షలకు సిద్ధమవుతూ కానిస్టేబుల్స్‌గా ఉద్యోగం సాధించిన నరేష్, గోపి, నాగేంద్రబాబు, ఇస్లామ్, వెంకటేష్, పావని, ప్రేమ్‌చంద్ లను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగాలు సాధించిన విద్యార్థులు మెరుగైన సమాజం నిర్మాణ కోసం తమ వంతు కృషి చేయడంతో పాటు న్యాయం కోసం వచ్చే పేద, బడుగు, బలహీనవర్గాల ప్రజలను చేరదీసి వారికి అండగా నిలవాలన్నారు.ఈ కార్యక్రమంలో తిరుమలగిరి రాధాకృష్ణ, సంగిశెట్టి గోపాల్, వేమూరి సత్యనారాయణ, పబ్బా గీత, ఓరుగంటి రమాదేవి తదితరులు పాల్గొన్నారు.



సమస్యలు పరిష్కరించలేని ప్రభుత్వాలు దిగిపోవాలి

నవతెలంగాణ-హుజూర్‌నగర్‌టౌన్

గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించలేని ప్రభుత్వం వెంటనే దిగిపోవాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు శీలం శ్రీను డిమాండ్ చేశారు. గురువారం సీఐటీయూ ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ కార్మికులు చలో హైదరాబాద్ ధర్నాకు తరలివెళ్లారు.ఈ సందర్భంగా కార్మికులకు సంఘీభావం తెలిపి మాట్లాడారు. గ్రామపంచాయతీ కార్మికుల డిమాండ్స్ ను పది రోజుల్లో పరిష్కరిస్తానని చెప్పిన గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు రెండు నెలలైనా ఊసే లేదన్నారు. సమస్యలు పరిష్కరిస్తామని చెప్పడంతో వారి మాట గౌరవించిసమ్మెను తాత్కాలికంగా విరమింపజేయడం జరిగిందని తెలిపారు. కార్మికుల న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని ,లేనట్టయితే రానున్నకాలంలో బీఆర్ఎస్ ప్రభుత్వానికి తగిన గుణపాఠం తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జీపీ కార్మికుల సంఘం మండల అధ్యక్షుడు షేక్ అస్సాన్‌మియా, వెంకటరెడ్డి, ఆర్.సైదులు, రామకృష్ణ, పున్నయ్య ,సీహెచ్.శ్రీను, పొదిళ్ల నాగరాజు, సైదులు,నవీన్, రాములు, నాగేశ్వరావు ,దానియేలు,వీరస్వామి, వెంకటేశ్వర్లు, శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బక్కమంతులగూడెం వైస్‌సర్పంచ్ రాజీనామా

నవతెలంగాణ-మఠంపల్లి



మండలంలోని బక్కమంతుల గూడెం ఉపసర్పంచ్ వల్లపుదాసు నాగమణి సైదులుగౌడ్ గురువారం రాజీనామా చేశారు. రాజీ నామా పత్రాన్ని ఎంపీడీఓ మామిడి జానకిరాములకు అందజేశారు.ఈమె బీఆర్ఎస్ చెందినవారు కావడంతో నియోజకవర్గవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది.



బౌద్ధ సంపదను సంరక్షించుకోవాలి : ఎమ్మెల్యే

నవతెలంగాణ-నాగారం

ప్రపంచంలో ప్రసిద్ధి చెందిన ఫణిగిరి బౌద్ధసంపదను సంరక్షించుకోవాలని తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరికిశోర్‌కుమార్ అన్నారు.గురువారం మండలపరిధిలోని ఫణిగిరి గ్రామంలో ఏర్పాటుచేసిన బౌద్ధం మ్యూజియం తాత్కాలిక భవనం ప్రారంభించే కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు.ఫణిగిరి బౌద్ధ సంపదను భవిష్యత్ తరాలకు అందించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు.అనంతరం మామిడిపల్లి గ్రామంలో ముదిరాజ్‌ల కమ్యూనిటీ భవనాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ప్రియాంక,పురావస్తు శాఖ ఏడీ బుజ్జి, పంచాయతీరాజ్ డీఈ కొండయ్య,ఇరిగేషన్ డీఈ పిచ్చయ్య,తహసీల్దార్ బ్రహ్మయ్య,ఎంపీడీవో శోభారాణి, పంచాయతీరాజ్ ఏఈ రవికుమార్ ,సర్పంచ్ గట్టు నర్సింహారావు, ఎంపీటీసీ జంపాల శోభ,బీఆర్ఎస్ మండల అధ్యక్షులు కల్లెట్లపల్లి ఉప్పలయ్య, గుండగాని అంబయ్య, కురంవెంకన్న, ఎర్రయాదగిరి,ఎర్ర నరేష్, కాంట్రాక్టర్ కృష్ణమూర్తి,బీఆర్ఎస్ మండల నాయకులు చంద్రమౌళి,రమేశ్, మహేష్, సిబ్బంది గట్టు వీరయ్య, యాకయ్య, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

చెరువు మట్టి దోపిడీ

నవతెలంగాణ-మోతె

పూర్వకాలంలో ఎడ్లబండ్లతో స్థానిక చెరువులలోని రేగడిమట్టిని తోలి భూమిని సారవంతం చేసి పంటలు పండించేవారు.రేగడిమట్టి ప్రస్తుతం ఇటుక బట్టీల వ్యాపారస్తులు ఎంచక్క ఇటికబట్టీలకు తరలించుకుని సొమ్ము చేసుకుంటున్నారన్న విమర్శలు వినవస్తున్నాయి.మండల పరిధిలోని రాఘవపురం ఎక్స్‌రోడ్డు పరిసర ప్రాంతాలలో ఇటుకబట్టీలు పుట్టగొడుగుల్లా వెలిశాయి.ఈ రేగడి మట్టిని వేసవి కాలంలో ఉపాధి హామీ భాగంగా సిరికొండ నాగుల చెరువు. రాఘవపురం చుట్టుగుంట, ఊరుకుంట, చౌటుకుంట చెరువుల నుండి మట్టిని అక్టోబర్,నవంబర్ మాసకాలాల్లో తమఇటుక బట్టీలకు తరలిస్తున్నారు.దీంతో స్థానికంగా లభించే వేపకర్రలు వాడి ఇటుకను పేరుస్తారు.ఇంత తతతంగం జరుగుతున్నా సంబంధిత అధికారులు ముడుపులకు ఆశపడి పట్టించుకున్న దాఖలాల్లేవు.ఇటుక ట్రాక్టర్ దూరాన్ని బట్టి రూ.10వేల నుండి రూ.30 వేల వరకు ఇంటి నిర్మాణదారుల నుండి పిండుతూ దోచుకుంటున్నా అధికారులు వది లేస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు.



ప్రజా వ్యతిరేక చర్యలకు పాల్పడుతున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు

నవతెలంగాణ-ఆలేరుటౌన్

కేంద్ర, రాష్ట్ర ఆయా ప్రభుత్వాలు ప్రజా వ్యతిరేక చర్యలకు పాల్పడుతున్నాయని సీపిఐఎం(ఎల్), ఎస్ డి ఆర్ , కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా , మార్క్ స్ట్ టేక్, రెవిల్యేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు మేక, వెంకట రామ్ రెడ్డి గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సమ, సమాజ స్థాపనలో భాగంగా నూతన ప్రజాస్వామిక విప్లవ లక్ష్యం కోసం సీపీఐ ఎంఎల్, ఎస్ డి ఆర్ కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా , మార్కిస్ట్ , టెక్ , రెవిల్యేషన్ లో సంస్థ ఆవిర్భవించినట్లు తెలిపారు. రాష్ట్ర కమిటీని ఏడుగురు సభ్యులతో ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు పేర్కొన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం భవిష్యత్ కార్యాచరణ రూపొందిస్తామని తెలిపారు.

మహిళా రిజర్వేషన్ బిల్లును అమలు చేయాలి

- ఐద్వా జిల్లా కార్యదర్శి బట్టుపల్లి అనురాధ

నవతెలంగాణ-భువనగిరి



మహిళలకు 33శాతం రిజర్వేషన్ 2024సార్వత్రిక ఎన్నికల్లో అమలు చేసి మహిళలకు ప్రాతినిధ్యం కల్పించాలని ఐద్వా జిల్లా కార్యదర్శి బట్టుపల్లి అనురాధ అన్నారు. ఐద్వా ఆధ్వర్యంలో దేశ రాజధాని ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద జిల్లా మహిళా నాయకత్వంతో కలసి మహార్యాలీ, బహిరంగసభలో ఆమె మాట్లాడుతూ 70ఏండ్లుగా పోరాడుతున్న మహిళా బిల్లును కేంద్ర ప్రభుత్వం పార్లమెంటులో ప్రవేశపెట్టినా 2029 లో అమలు చేస్తామనడం హాస్యాస్పదమన్నారు. ప్రభుత్వం ఏర్పాటు చేసి 10 సంవత్సరాల తర్వాత మహిళాబిల్లు ఎందుకు గుర్తొచ్చిందో దేశమంతటికీ తెలుసు అన్నారు. ఎన్నికలు సమీపిస్తున్నందున ప్రకటనకే పరిమితం తప్ప రాజ్యాంగ కారణాలు చూపి కాలయాపన చేయడం సరికాదన్నారు. మనువాద ఆలోచనతో పాలన కొనసాగిస్తున్న మోడీ ప్రభుత్వానికి దేశ వ్యాప్తంగా మహిళలు చరమగీతం పాడతారన్నారు. ఈ మహా ధర్నాలో ఐద్వా జిల్లా అధ్యక్షురాలు అవ్వారి రామేశ్వరి, జిల్లా కోశాధికారి కల్లూరి నాగమణి, జిల్లా కమిటీ సభ్యులు దయ్యాల లక్ష్మీజిల్లా నాయకురాలు మల్లెపల్లి లలిత, మాయ రాణి,ఎండీ అర్షియ,ఎండీ రేష్మ, కేసిరెడ్డి జయమ్మ పాల్గొన్నారు.

11 నుండి జిల్లాస్థాయి క్రికెట్ టోర్నమెంట్

నవతెలంగాణ-భువనగిరి రూరల్

పట్టణం పరిధిలోని పాత వివేరా హోటల్ సమీపన గణేష్ క్రికెట్ అకాడమి లో ఈనెల 11 నుండి ప్రారంభమయ్యే జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్‌ను జిల్లా క్రీడాకారులంతా సద్వినియోగం చేసుకోవాలని అధ్యక్షులు గణేష్ అకాడమిక్ అధ్యక్షులు ఆబోతుల కేతన్ కుమార్ గురువారం ప్రకటనలో తెలిపారు. పాల్గొనేవారు ఈనెల 7వ తేదీలోపు తమ పేర్లను నమోదు చేసుకోవాలని ఒక్కో టీంకి ఫీజు రూ. 2000 ఉంటుందనిపేర్కొన్నారు. గెలుపొందిన వారికి మొదటి బహుమతిగా 50,000 ద్వితీయ బహుమతిగా 25000, మ్యాన్ ఆఫ్ ది సిరీస్, బెస్ట్ బ్యాట్, మాన్ బెస్ట్ బౌలర్ కు 3000 రూపాయల చొప్పున బహుమతులు ఉంటాయని తెలిపారు, ఈ క్రికెట్ టోర్నమెంట్లో పాల్గొనే క్రీడాకారులు అందరికీ జిపిఆర్, సిఆర్ గ్రూప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచితంగా టీ షర్టులను పంపిణీ చేయనున్నట్లు తెలిపారు.

సంక్షేమ పథకాల ఎంపికలపై ప్రభుత్వాన్ని నిలదీయాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి.జహంగీర్

నవతెలంగాణ-భూదాన్‌పోచంపల్లి

సంక్షేమ పథకాల ఎంపికపై బీఆర్ఎస్ నిలదీయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి.జహంగీర్ అన్నారు. గురువారం నవతెలంగాణతో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా గొప్పలు చెప్పుకుంటూ సంక్షేమ పథకాలను పేద, మధ్య తరగతి ప్రజలకు అమలవుతున్నాయని గొప్పలు చెబుతూ చెట్టు పేరు చెప్పి కాయల అమ్ముతున్నారన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాల విషయాల్లో కేవలం బీఆర్ఎస్ కార్యకర్తలకు తప్ప నిజమైన అర్హులకు ఇచ్చిన దాఖలాలు లేవని ఇప్పటికైనా గ్రామసభల ద్వారా ఎంపిక చేసి నిజమైన అర్హులను గుర్తించి ఇవ్వాలన్నారు. యాదాద్రి జిల్లాలో దళిత బంధు గృహలక్ష్మి పథకం బీసీ ఎంపిక లోపాల తీరుపై కలెక్టర్ సరైన ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు. గ్రామాల్లో పర్యటించే ఎమ్మెల్యేలను ప్రజలు సమస్యల పైన నిలదీయాలని అన్నారు గ్రామ సభలో చర్చించకుండానే బీఆర్ఎస్ వారికి పథకాలు అమలయ్యే విధంగా



చేస్తున్నారని వీటిని ప్రజలు ఖండించి ఆందోళనలు చేపట్టి అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాలు అందే విధంగా పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ఎన్నికల ముందు సంక్షేమ పథకాల విషయంలో అడిగేవారికి సరైన గుణపాఠం చెప్పాలని అన్నారు చేనేత వస్త్రాలకు పంచవ్యాప్తంగా మంచి గుర్తింపు పొందిన భూదాన్ పోచంపల్లి భూదానో ఉద్యమానికి నాంది పలికి చేనేత వస్త్రాలకు దేశ విదేశాల్లో మంచి గుర్తింపు లభించిన పోచంపల్లికి కనీస రవాణా సదుపాయాలు అభివృద్ధి నోచుకోలేదన్నారు. బస్ షెల్టర్ లేక ప్రయాణికులు ఎంతో ఇబ్బందులు పడుతున్న పరిస్థితి ఉందన్నారు. పోచంపల్లి మినీ ట్యాంక్ బండి పర్యాట కేంద్రంగా అభివృద్ధి నీటి మూటలుగా మిగిలిపోయాయి. వెంటనే సంబంధిత అధికారులు ప్రజాప్రతినిధులు స్పందించి మౌలిక వసతులు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నరసింహ ,జిల్లా కమిటీ సభ్యులు గడ్డం వెంకటేశం, మండల కార్యదర్శి పగిళ్ల లింగారెడ్డి పట్టణ కార్యదర్శి కోడె బాల నరసింహ , సీనియర్ నాయకులు గూడూరు అంజిరెడ్డి ,మండల కార్యదర్శి వర్గ సభ్యులు ప్రసాదం విష్ణు కోట రామచంద్ర రెడ్డి అందెల జ్యోతిగూడూరు బుచ్చిరెడ్డి మంచాల మధు మండల కమిటీ సభ్యులునెలకండి జంగయ్య బిక్షపతి సభ్యులు లక్ష్మయ్య జగన్ నాయకులు లావణ్య కమలమ్మ పాల్గొన్నారు.



ఆశా వర్కర్ల కలెక్టరేట్ ముట్టడి

- ప్రభుత్వం మొండి వైఖరి వీడి సమస్యలు పరిష్కరించాలి
- సీఐటీయూ జిల్లా అధ్యక్షులు దాసరి పాండు

నవతెలంగాణ -భువనగిరిరూరల్

ఆశా వర్కర్లు తమ న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సీఐటీయూ గురువారం కలెక్టరేట్‌ను ముట్టడించారు. ముట్టడి ఉద్రుతంగా మారడం వల్ల ఆశావర్కర్లను, నాయకులను పోలీసులు అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించారు. వ్యక్తిగత పూచి మీద విడుదల చేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ అధ్యక్షుడు దాసరి పాండు మాట్లాడుతూ ఆశా వర్కర్ల పట్ల రాష్ట్ర ప్రభుత్వం మొండి వైఖరీ వీడాలన్నారు. ప్రభుత్వం దిగివచ్చి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలన్నారు. ఫిక్స్‌డ్ వేతనం నిర్ణయించాలని, ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని, హెల్త్ కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మంగ నరసింహులు సి ఐ టి యు జిల్లా సహాయ కార్యదర్శి మాయ కృష్ణ , తెలంగాణ ఆశా వర్కర్స్ అండ్ యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు వెంకటమ్మ, లలిత, జ్యోతి, పళ్లెం శోభ, సుదగాని సావిత్రి, తంగేడి పల్లి అండాలు, వంద మంజుల, మహేశ్వరి, హేమలత అలమ్మ ఇందిరా అనిత పుష్ప జేమున మా మల్లేశ్వరి, దోశ రజిత, సైదమ్మ, పద్మ, అమ్మ లింగ లక్ష్మి, రామతార పాల్గొన్నారు.

పెండింగ్ బిల్లులు చెల్లించాలి

నవతెలంగాణ-భువనగిరి రూరల్

మధ్యాహ్న భోజన వంట కార్మికులకు రావలసిన జీతాలు ,పెండింగ్ బిల్లులు వెంటనే కార్మికుల ఖాతాలో జమ చేయాలని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు గోరెటి రాములు, ఎండీ ఇమ్రాన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం రోజున తెలంగాణ మధ్యాహ్న భోజనం పథక వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట గురువారం కార్మికులు గొల్ల సుద్దుల వేషాలతో వినూత్న నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వంట కార్మికులకు పూర్తి బిల్లులు ,పెంచిన జీతం వచ్చేవరకు సమ్మె యధావిధిగా కొనసాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా కార్యవర్గ సభ్యులు సామల శోభన్ బాబు మధ్యాహ్నం భోజనం పథకం వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ముంతాజ్ బేగం ఉపాధ్యక్షులు జిన్న కృష్ణ, నాయకులు మణెమ్మ, లక్ష్మీ, సంధ్యా, నిర్మల, శ్యామ్, మమత వాణి, సప్న, అనురాధ, అండాలు కృష్ణవేణి, రాజమ్మ లు పాల్గొన్నారు.

చౌడు నేలలపై రైతులకు అవగాహన

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు మండలం శారాజిపేట గ్రామ రైతు వేదికలో చౌడు నేలలపై రైతులకు అవగాహన కార్యక్రమం గురువారం నిర్వహించారు. ప్రొఫెసర్ జయశంకర్ యూనివర్సిటీ ప్రిన్సిపల్ సైంటిస్ట్ లు ఎ.శంకర్, టీ.సతీష్ కుమార్, చౌడు నెలలు గురించి, వాటి యాజమాన్య పద్ధతుల గురించి రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఆలేరు మండల వ్యవసాయ అధికారి ఎస్.పద్మజ , శారాజిపెట్ వ్యవసాయ విస్తరణ అధికారి బీ.నాగార్జున, రైతు బంధు సమితి కో ఆర్డినేటర్ శనిగరం ,రవీందర్, రైతు బంధు సమితి సభ్యులు ఎండి.హమీద్ బాబు, రైతులు బండ్ల .వాసుదేవ రెడ్డి, బండ్ల .నిర్మల, దూడల.సోమయ్య, వస్పరి.రాములు, తదితరులు పాల్గొన్నారు.



ఒరిగిన విద్యుత్ స్తంభం

నవతెలంగాణ-ఆలేరు టౌన్

ఆలేరు పట్టణంలోని రెడ్డిగూడెం వెనకాల వీరారెడ్డి వ్యవసాయ క్షేత్రం సమీపంలో గత రెండు నెలల క్రితం కురిసిన వర్షాలకు విద్యుత్ హై టెన్షన్ 33కేవి మేయిన్ లైన్ స్తంభం నేలకు ఒరిగి అత్యంత ప్రమాదకరంగా ఉన్నదని స్థానిక రైతులు గురువారం తెలిపారు. హై టెన్షన్ విద్యుత్ స్తంభం నేలకు ఒరిగి రెండు నెలలు కావస్తున్నా స్తంభాన్ని విద్యుత్ తీగలను సరి చేయకపోవడం విద్యుత్ అధికారుల నిర్లక్ష్యానికి నిలువెత్తు సాక్ష్యం అన్నారు. జీవనాధారమైన పాడి పశువులను గడ్డి మేపాలన్న మేప లేక పోతున్నామని, తాము పాడి పశువుల ప్రాణాలు అరచేతులో పెట్టుకొని గడుపుతున్నామని, రైతులు అప్పిరెడ్డి , పుప్పాల. రాములు ,శంకర్ ఆవేదన వ్యక్తం చేశారు. విద్యుత్ అధికారులు సంఘటన స్థలాన్ని సందర్శించి నూతన స్తంభం వేసి లైనును పునరుద్ధరించాలని బందెల సుభాష్ కోరారు.

పోలీస్ శాఖలో ఉద్యోగాలు సాధించిన యువతీ, యువకులు

నవతెలంగాణ- ఆత్మకూర్ ఎం

పోలీస్ శాఖలోని వివిధ విభాగాల్లోని ఖాళీగా ఉన్న16,604 పోస్టులను భర్తీ చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన జాబితాలో మండల కేంద్రానికి చెందిన బాసవాడ సంధ్య సివిల్, లోడి అఖిల సివిల్ ,ఎలగందుల దివ్య సివిల్ ,పరకాల సునీత ఏఆర్ 5 పైళ్ల రమేష్ టిఎస్ఎస్‌పి , వనం మహేష్ టిఎస్ఎస్‌పి ,మల్లం సూర్య తేజకమ్యూనికేషన్, ఎలిమినేటి రమేష్ ఏఆర్ , బీసు నరేష్ ఏఆర్ , కందడి మహిపాల్ రెడ్డి ఉద్యోగాలను సాధించారు. పోలీస్ విభాగాల్లో ఆత్మకూర్ గ్రామం నుండి పదిమంది ఉద్యోగాలు సాధించడం గర్వంగా ఉందని, గ్రామానికి మంచి గుర్తింపు తీసుకొచ్చారని వారిని స్థానిక ఎస్ఐ నాగరాజు ఎంపీపీ తండ మంగమ్మ శ్రీశైలం గౌడ్, సర్పంచ్ జనన కోడి నగేష్ ఎంపీటీసీ యాస కవిత ఇంద్రారెడ్డి అభినందించారు. అభినందించిన వారిలో ఉప సర్పంచ్ దొంతరబోయిన నవ్య భాస్కర్, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు బీసు చందర్ గౌడ్, కాంగ్రెస్ మండల అధ్యక్షులు యాస లక్ష్మారెడ్డి, సీపీఐ(ఎం) డివిజన్ నాయకులు రచ్చ గోవర్ధన్ ,ఎస్ఎఫ్ఐ అధ్యక్ష, కార్యదర్శులు చందన్ రాజు, ఎలిమినేటి మురళి శివాజీ ,యూత్ అధ్యక్ష, కార్యదర్శులు కోర మల్లేష్, మజ్జిగ నరేష్ యుటిఎఫ్ జిల్లా నాయకులు డి వెంకన్న ఉన్నారు.

చౌటుప్పల్‌రూరల్ : నిన్న వెలువడిన కానిస్టేబుల్ ఫలితాలలో చౌటుప్పల్ మండలంలోని 8 మంది యువతకు పోలీసు ఉద్యోగాలు వచ్చాయి.మాంద్ర సాయి శివ-సివిల్ కానిస్టేబుల్,మాంద్ర శివరామకృష్ణ-టిఎస్-ఎస్పి, గోపనగోని సాయికిరణ్-ఏఆర్ చిన్న కొండూరు.బోయ రాజు- టిఎస్ఎస్పి పంతంగి, చింతకింది శ్రీకాంత్ ఏఆర్,షేక్ హానీఫ్-ఏఆర్ కానిస్టేబుల్స్ దేవలమ్మ నాగారం.ఎర్ర సందీప్ టి ఎస్ ఎస్పి పీపుల్ పహాడ్,గంగాపురం శ్రీకాంత్ గౌడ్ ఏఆర్ లింగారెడ్డిగూడెం గ్రామాల నుండి సెలెక్ట్ అయిన వారిలో ఉన్నారు

సంస్థాన్‌నారాయణపురం : బుధవారం విడుదలైన పోలీస్ కానిస్టేబుల్ ఫలితాల్లో మండలంలోని గుజ్జ గ్రామానికి చెందిన ఎలిజాల సుహాసిని,ఎర్ర శృతి మహిళ కానిస్టేబుల్ గా ఎంపికయ్యారు. ఈ సందర్భంగా ఎర్ర శృతి వెలిజాల సుహాసిని మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ఆడపిల్లలను ఇంటర్, డిగ్రీ పూర్తి కాగానే పెళ్లి చేయకుండా తమ కాళ్ల మీద తాము నిలబడే విధంగా తల్లిదండ్రులు సహాయ సహకారాలు అందించాలని కోరారు.

కలెక్టరేట్ ఎదుట పెన్షనర్ల నిరసన

నవతెలంగాణ-భువనగిరి రూరల్



మధ్యంతర భృతి ఐదు శాతం ప్రకటించడాన్ని నిరసిస్తూ కలెక్టరేట్ ఎదుట గురువారం తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. అనంతరం కలెక్టర్ కార్యాలయ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ జగన్మోహన్ ప్రసాద్ కి వినతి పత్రం అందజేశారు. ఈ విషయాన్ని చీఫ్ సెక్రటరీ శాంతి కుమారి కి సమస్యలను పరిష్కారం కోసం పంపాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా సంఘ ప్రధాన కార్యదర్శి బొమ్మకంటి బాలరాజు, రాష్ట్రకమిటీ సభ్యులు జిట్టా భాస్కర్ రెడ్డి, గౌరవాధ్యక్షులు పోలీ శంకర్ రెడ్డి ,ఎం బాలేశ్వర్, కే సత్తయ్య, ఎండి అలిముద్దీన్, జి జగన్ మోహన్,వి యాదగిరి,, ఎండి సొందాని , ఎండి జానీ మొయినుద్దీన, బిక్షపతి, అంబేద్కర్, సుధాకర్ రెడ్డి, జి లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.


మండలాన్ని యాదాద్రి జిల్లాలో కలపాలని వినతి

నవతెలంగాణ-రామన్నపేట

నూతనంగా ఏర్పాటు కాబోయే అమ్మనబోలు మండలాన్ని యాదాద్రి భువనగిరి జిల్లాలో కలపాలని కోరుతూ గురువారం మండలంలోని సూరారం గ్రామానికి చెందిన గ్రామస్తులు కలెక్టర్, స్థానిక తహసీల్దార్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ యాదాద్రి జిల్లా రామన్నపేట మండలంలో ఉన్న మా సూరారం గ్రామాన్ని దూరబారాన్ని తగ్గిస్తూ అమ్మనబోలు మండలంలో కలపడం సంతోషమే కానీ నల్లగొండ జిల్లాలో ఉన్న అమ్మనబోలు మండలాన్ని యాదాద్రి జిల్లాలో కలపాలని ఏకగ్రీవంగా కోరుతున్నామన్నారు. వినతిపత్రం అందజేసిన వారిలో సూరారం గ్రామ ఉప సర్పంచ్ విష్ణు యాదవ్, దోమల ముత్తయ్య, జినక రమేష్, కందుల నరసింహా, దోమల గంగిరజు, యాదయ్య, దాసరి స్వామి, తదితరులు పాల్గొన్నారు.

దళితబంధు ఇవ్వాలని ధర్నా

నవతెలంగాణ- వలిగొండరూరల్



మండల పరిధిలోని వర్కట్‌పల్లి గ్రామంలో దళితుందరికీ దళితబంధు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద గురువారం ధర్నా చేశారు. ధర్నాలో పలువురు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన దళిత బంధు పథకం దళితుల జీవితాల్లో మార్పు వస్తుందనుకుంటే కేవలం కొద్ది మందికి మాత్రమే ప్రయోజనం చేకూర్చే విధంగా లబ్దిదారుల ఎంపిక జరగడం మిగతా దళితులందరినీ మోసం చేయడమేనన్నారు. దళిత బంధు పథకంలో అన్ని దళిత కుటుంబాలకు పథకాన్ని వర్తించే విధంగా చూడాలని లేనిపక్షంలో ఆందోళన మరింత తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన నాయకులు సిర్పంగి స్వామి, మాదుగుల గిరి, గ్రామానికి చెందిన దళితులు, బిసిలు మీసాల శంకరయ్య,కందుకూరి స్వామి, పల్లెర్ల అంజయ్య,బంగారు మైపాల్,మీసాల యాదయ్య, మీసాల మల్లయ్య, బంగారు నరసింహ, మీసాల వాసుదేవ్,గుర్రం సుధీర్, బరిగల వెంకటేష్,మీసాల నర్సింహ,శ్రీహరి, రాములు, పార్వతమ్మ,మీసాల అండాలు, మీసాల నరసమ్మ, మీసాల అరుణ, మీసాల మంజుల, కిన్నెర లక్ష్మయ్య, మీసాల ప్రవీణ్,వినోద్, మీసాల నందికేశ్వర్, తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) రాజకీయ శిక్షణా తరగతులను జయప్రదం చేయాలి

నవతెలంగాణ- ఆత్మకూర్‌ఎం

ఈ నెల 11, 12 తేదీల్లో మోత్కూరులో నిర్వహించనున్న సీపీఐ(ఎం) మోత్కూరు, ఆత్మకూరు యం, గుండాల, అడ్డగూడూరు, మండలాల స్థాయి రాజకీయ శిక్షణా తరగతులను జయప్రదం చేయాలని ఆ పార్టీ మండల కార్యదర్శి వేముల బిక్షం కోరారు. గురువారం మండల కేంద్రంలో పార్టీ రాజకీయ శిక్షణ తరగతుల ప్రచార కరపత్రాలను మండల నాయకులతో కలిసి విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం పెద్ద ఎత్తున నిత్యావసర వస్తువుల ధరలను పెంచి సామాన్య ప్రజలపై తీవ్రమైన బారాలను మోపుతుందన్నారు.రాష్ట్రంలో అధికారంలో ఉన్న బీఅర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి పది సంవత్సరాలు గడుస్తున్నా, పేదలకు కనీసం కొత్త రేషన్ కార్డులు కూడా ఇవ్వలేదన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు రచ్చ గోవర్ధన్ టౌన్ కార్యదర్శి రాసమల సత్తయ్య మండల నాయకులు నోముల నర్సిరెడ్డి,తుమ్మల సత్యానారాయణరెడ్డి,తోటకూరి నర్సయ్య, కొండేనరసింహ, కొమ్ము మచ్చగిరి,ఎమ్మే నరసింహ, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

ముదిరాజ్ ఆత్మ గౌరవ సభను జయప్రదం చేయండి

నవతెలంగాణ-భూదాన్‌పోచంపల్లి

ఈ నెల 8వ తేదీన పరేడ్ గ్రౌండ్లో జరిగే ముదిరాజ్ ఆత్మ గౌరవ సభ ను జయప్రదం చేయాలని ముదిరాజ్ సంఘాల ఐక్య వేదిక జిల్లా కన్వీనర్ పిట్టల అశోక్ ముదిరాజ్ కోరారు. బీబీనగర్ ముదిరాజ్ సంఘం ఆవరణలో సభ కు సంబంధించిన గోడ పత్రిక ముదిరాజ్ నాయకులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముదిరాజ్‌కు చట్ట సభల్లో రాజకీయ ప్రాతినిధ్యం లేకుండా చేసే కుట్ర జరుగుతోందన్నారు. ఈ కార్యక్రమంలో ఎర్రోల్ల క్రిష్ణ, బంటు నర్సింహ, కుశంగల గణేష్, దాసమోని వేంకటేష్, అరిగే వేంకటేష్,పసులాది రాంచందర్ ఎర్రోల్ల వేంకటేష్, అరిగే శ్రీకాంత్, కుశంగల శంకర్,ప్రేమ్ కుమార్, నక్కిర్త మురళి, బోయిన క్రిష్ణ, పిట్టల విజయ్ తదితరులు పాల్గొన్నారు.

ఆలేరుటౌన్ : ముదిరాజుల రిజర్వేషన్ అంశాన్ని ప్రభుత్వం త్వరగా తేల్చాలని,ముదిరాజ్ ఎంప్లాయిస్ %ఉ% ప్రొఫెషనల్స్ అసోసియేషన్ జిల్లా ధ్యక్షుడు గుర్రాల బాలకృష్ణ అన్నారు. గురువారం మాట్లాడుతూ ముదిరాజ్ లను బీసీ డి, నుండి బీసీ ఎ లో కి మార్చకపోవడం వల్ల ముదిరాజ్ యువత తీవ్రంగా నష్టపోతున్నారని,వెంటేనే ముదిరాజ్ ల రిజర్వేషన్ అంశాన్ని తెలంగాణ ముదిరాజ్ సంఘము రాష్ట్ర నాయకత్వం ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించే దిశగా కృషి చేయాలని ముదిరాజ్ ఎంప్లాయిస్ %ఉ% ప్రొఫెషనల్స్ అసోసియేషన్ డిమాండ్ చేస్తుందన్నారు.

మిషన్ భగీరథ కార్మికుల సమ్మెను జయప్రదం చేయండి

- సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి కల్లూరి మల్లేశం

నవతెలంగాణ -తుర్కపల్లి



ఈ నెల 6నుండి జరిగే మిషన్ భగీరథ కార్మికుల సమ్మెను జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా ప్రధానకార్యదర్శి కల్లూరి మల్లేశం కోరారు. గురువారం మండల కేంద్రంలోని భగీరథ వాటర్ ట్యాంక్ దగ్గర జిల్లా ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మిషన్ భగీరథలో ఏడేండ్లుగా పనిచేస్తున్న కార్మికుల వేతనాలు పదివేలు దాటడం లేదన్నారు. పెరిగిన ధరలకు అనుగుణంగా కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. సమ్మెకు రైతు సంఘం ,వ్యవసాయ కార్మిక సంఘం సంపూర్ణ మద్దతు ఉంటుందని కొక్కొండ లింగయ్య తలారి మాతయ్య అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు పోతరాజు జహంగీర్, మండల కన్వీనర్ తోటి వెంకటేశం ,తెలంగాణ మిషన్ భగీరథ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ (%జక్మీుఖ%) జిల్లా అధ్యక్షులు చిరుమల శ్రీను, వర్కింగ్ ప్రెసిడెంట్ సి హెచ్ మల్లేశం,నాయకులు జే బాబు ఎస్ రాజు ప్రవీణ్ జహంగీర్ భాస్కర్ నాయక్ సతీష్ , శ్రీశైలం భాస్కర్ రాజు జంగయ్య,సురేష్ తదితరులు పాల్గొన్నారు.

నేటి నుండి జీపీ కార్మికుల నిరవధిక సమ్మె

నవతెలంగాణ-సంస్థాన్ నారాయణపురం



జీపీ కార్మికులకు కనీస వేతనం నెలకు రూ .18వేలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ నేటి నుండి నిర్వహించే జీపీ కార్మికుల నిరవధిక సమ్మెను జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా కోశాధికారి దోనూరి నర్సిరెడ్డి కోరారు. గురువారం మండల కేంద్రంలో నిర్వహించిన ఆ సంఘం సమావేశంలో ఆయన మాట్లాడారు.జీపి కార్మికులకు చెల్లించాల్సిన పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలనీ, కొత్త మెనును సవరించాలని, ప్రమాద బీమా చెల్లించాలని,పిఎఫ్,ఈఎస్ఐ,ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు కొంగరి మారయ్య మధ్యాహ్న భోజన కార్మికులు చంద్రమ్మ,నీళ్ల పుష్పలత,అరుణ,స్వరూప,అమృత, భాగ్యమ్మ ,తదితరులు పాల్గొన్నారు.

బతుకమ్మ చీరలు పంపిణీ

నవతెలంగాణ-రాజాపేట



రాజాపేట

మండలంలోని రఘునాథపురం గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో గురువారం బతుకమ్మ చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ మండలం యువజన అధ్యక్షులు పల్లె సంతోష్ మాట్లాడుతూ మన తెలంగాణ అంటే సంస్కృతీ, సాంప్రదాయాలకు పుట్టినిల్లు అని, ప్రతి సంవత్సరం బతుకమ్మ పండుగకు ఆడపడుచులు అందరికీ చీరల పంపిణీ చేయడం ద్వారా నేత కార్మికులకు జీవనోపాధి కల్పించడం చాలా హర్షించదగ్గ విషయమన్నారు. అనంతరం గృహలక్ష్మి లబ్దిదారులకు పత్రాలు పంపిణీచేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పల్లె ప్రవీణ్ గౌడ్ గారు, వార్డు మెంబర్లు బొమ్మ నరేష్, బత్తెం సిద్ధిరాములు, బల్ల మురళి,కలకుంట్ల కరుణాకర్, బిఆర్ఎస్ నాయకులు కటకం పెద్ద వెంకటేశం, బోగ రాజు, కటకం చిన్న వెంకటేశం, గుర్రం సిద్ధిరాములు, కలకుంట్ల పోచయ్య పులి నవీన్,బత్తెం కనకరాజు, తదితరులు పాల్గొన్నారు.

తుర్కపల్లి : మండలంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన బతుకమ్మ చీరల పంపిణీ కార్యక్రమం లో ధర్మారం, శుక్లా తండా, పెద్ద తండా, ములకలపల్లి, గ్రామపంచాయతీలలో బతుకమ్మ చీరల పంపిణీ చేయడం జరిగినది .ఇట్టి కార్యక్రమంలో మండల పరిషత్ అధ్యక్షులు భూక్య సుశీల రవీందర్ నాయక్ ,జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ధనావత్ బిక్కు నాయక్, సంబంధిత గ్రామాల సర్పంచ్ లు మంగా నాయక్ ,సరిత రామోజీ నాయక్, లావణ్య వంకరి, లావణ్య బానోతు, బాబు, ఎంపీ ఓ వెంకటేశ్వర్లు, ఏపీఎం యాదగిరి, ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

చౌటుప్పల్: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన బతుకమ్మ చీరలను గురువారం చౌటుప్పల్ పట్టణకేంద్రంలోని 10వ వార్డులోని ప్రాథమిక పాఠశాలలో బతుకమ్మ చీరలను మున్సిపల్ వైస్‌ఛైర్మన్ బత్తుల శ్రీశైలం, కౌన్సిలర్లు బొడిగె అరుణ బాలకృష్ణగౌడ్, దండ హిమబిందు అరుణ్‌కుమార్ ఆడపడుచులకు పంపిణీచేశారు. ఈ కార్యక్రమంలో మహిళలు, నాయకులు పాల్గొన్నారు.

ప్రపంచ ఉపాధ్యాయ దినోత్సవం

నవతెలంగాణ- ఆలేరుటౌన్

ప్రపంచ ఉపాధ్యాయ దినోత్సవం పురస్కరించుకొని ,ఆలేర్ పట్టణంలో గురువారం టీపీ, పీఆర్,పీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి బొమ్మ కంటి . బాలరాజు ఆధ్వర్యంలో జిల్లా కార్యవర్గ సభ్యులు, సీనియర్ రిటైర్డ్ ఉపాధ్యాయుడు కల్లెం. సత్తయ్య ని శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో భాస్కర్ రెడ్డి, ఎం.బుగ్గయ్య ,ఎం .బాలేశ్వర్, బిక్షపతి, వి . యాదగిరి , పి .శంకర్ రెడ్డి, జి . జగన్మోహన్, జి .లక్ష్మీనారాయణ, ఎండి. సొందాని, ఎండీ అలిముద్దీన్ ,తదితరులు పాల్గొన్నారు.

వాత్సల్య పాలిటెక్నిక్ కళాశాలలో స్వాగత వేడుకలు

నవతెలంగాణ -భువనగిరిరూరల్



వాత్సల్య పాలిటెక్నిక్ కళాశాలలో ఫ్రెషర్స్ డేను గురువారం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి కళాశాల చైర్మెన్ దరిపల్లి నవీన్ కుమార్ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా భువనగిరి మేనేజర్ వి రవిశంకర్, కె శిరీష్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా చీఫ్ మేనేజర్ హైదరాబాద్ హెడ్ ఆఫీస్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు తమ ఆటపాటలతో అలరించారు.. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మెన్ దరిపల్లి నవీన్ కుమార్ మాట్లాడుతూ సీనియర్ విద్యార్థులు జూనియర్ విద్యార్థులకు స్వాగతం పలుకుతూ వారిలో ఉండే భయాన్ని తొలగించి వారికి మార్గదర్శకులుగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులకు క్రీడల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా చీఫ్ మేనేజర్ రవిశంకర్, భువనగిరి శాఖ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా చీఫ్ మేనేజర్ కె.శిరీష్,వాత్సల్య బి. ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ వెంకట సురేష్ వాత్సల్య ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ గొల్లపెల్లి సురేష్ అసిస్టెంట్ ప్రొఫెసర్లు బివి.రెడ్డి, జి.వెంకటేష్, భవాని, ప్రగతి, నిఖిల, పరమేశ్వరి, కర్ణాకర్, గోపాలకృష్ణ, నరెంధరరెడ్డి, శరణి, ఉమాదేవి, రేఖ, నాగమల్లేష్, దేవేందర్ పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ రీజియన్
శుక్రవారం | అక్టోబర్ 06,2023 | www.navatelangana.com

కులవృత్తులను ఆదుకునేందుకు ప్రభుత్వం కృషి :ఎమ్మెల్యే

నవతెలంగాణ-డిండి

కుల వృత్తులను ఆదుకునేందుకు ప్రభుత్వం అనేక కార్యక్రమాలు అమలు చేస్తుందని దేవరకొండ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. గురువారం డిండి ప్రాజెక్టులో ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ 14.50 లక్షల ఉచిత చేప పిల్లలను వదిలారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మత్స్యకారుల జీవనోపాధి కోసం రాష్ట్రవ్యాప్తంగా ఉన్న చెరువులు, రిజర్వాయర్లల్లో ఉచిత చేప పిల్లలను వదులుతున్నట్టు తెలిపారు. నియోజకవర్గంలో కోటి ఉచిత చేప పిల్లలను వదలనున్నట్లు చెప్పారు. ఈ



కార్యక్రమంలో ఎంపీపీ మాధవరం సునీత , రైతు బంధు అధ్యక్షుడు రాజినేని వెంకటేశ్వర్‌రావు, సర్పంచ్ మేకల సాయమ్మకాశన్న, పిఎసిఎస్ చైర్మెన్లు మాధవరం శ్రీనివాస్ రావు, తుం నాగార్జున్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పేర్వాల జంగా రెడ్డి,బిఆర్ఎస్ మండల యువజన విభాగం అధ్యక్షుడు మాల్ రెడ్డి విష్ణువర్ధన్ ండ్డి పాల్గొన్నారు.

డిండి పట్టణంలో కాంతివంతమైన వెలుగు

- దేవరకొండ ఎమ్మెల్యే రవీంద్రకుమార్

నవతెలంగాణ-డిండి

డిండి పట్టణంలో కాంతివంతమైన వెలుగులతో అభివృద్ధిలో ముందుకు వెళుతుంది అని ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. గురువారం డిండి పట్టణంలో సెంట్రల్ లైటింగ్‌ను ఎమ్మెల్యే ప్రారంభించి మాట్లాడారు. పట్టణాలలో వెలుగులు విరాజిల్లుతున్నాయని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మాధవరం సునీతజనార్దన్‌రావు, రైతు బంధు అధ్యక్షుడు రాజినేని వెంకటేశ్వర్‌రావు, స్థానిక సర్పంచ్ మేకల సాయమ్మకాశన్న, పిఎసిఎస్ చైర్మెన్లు మాధవరం శ్రీనివాస్ రావు, తుం నాగార్జున్‌రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పేర్వాల జంగారెడ్డి, బీఆర్ఎస్ మండల యువజన విభాగం అధ్యక్షుడు మాల్ రెడ్డి విష్ణువర్ధన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

న్యూస్ క్లిక్ పై దాడి పత్రికా స్వేచ్ఛను హరించడమే

- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేట

ఆన్‌లైన్ పోర్టల్ న్యూస్ క్లిక్ కార్యాలయంపై పోలీసులు దాడి చెయ్యడం పత్రికాస్వేచ్ఛను హరించడమేనని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి అన్నారు. గురువారం స్థానిక మల్లు వెంకటనర్సింహారెడ్డి భవన్‌లో నిర్వహించిన ఆ పార్టీ జిల్లా కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు.దేశంలో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రశ్నించే వ్యక్తులపైన సంఘాలు మీడియాపై, మేధావులపై, సంస్థలపైన అక్రమంగా కేసులు పెట్టి జైలులో పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.న్యూస్ క్లిక్ కార్యాలయంపై, సిబ్బంది ఇండ్లపై, సీపీఐ(ఎం) ఆలిండియా ప్రధాన కార్యదర్శి సీతారాంఏచూరి అధికారిక నివాసంపై పర్మిషన్ లేకుండా దాడులు నిర్వహించడం ఎంతవరకు సబబని ప్రశ్నించారు.ఉగ్రవాద నిరోధక చట్టం కింద న్యూస్ క్లిక్ ఎడిటర్ ప్రబీర్, పోర్టల్ హెచ్ఆర్ విభాగం అధిపతి అమిత్ చక్రవర్తిని అరెస్టు చేయడాన్ని ఖండిస్తున్నామన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రకటిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలందరికీ అందించాలన్నారు. తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ కార్యకర్తలకు సంక్షేమపథకాలను అక్రమంగా దోచిపెడుతున్నారన్నారు.బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు అవకాశవాద రాజకీయాలకు పాల్పడుతూ గల్లీలో కుస్తీ ఢిల్లీలో దోస్తీ అన్నచందంగా వ్యవహరిస్తున్నాయని విమర్శించారు.నెలరోజులుగా అంగన్వాడీ, ఆశా,మధ్యాహ్న భోజన కార్మికులు, గ్రామపంచాయతీ కార్మికులు ఆందోళన చేస్తున్నారని, రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే కార్మిక వర్గంతో చర్చలు జరిపి కార్మికుల న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కొలిశెట్టి యాదగిరిరావు అధ్యక్షతన నిర్వహించిన ఈ



సమావేశంలో జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్‌రెడ్డి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ధీరావత్ రవినాయక్, బుర్రి శ్రీరాములు, పారేపల్లి శేఖర్‌రావు, మట్టిపల్లిసైదులు, కోట గోపి, చెరుకు ఏకలక్ష్మీ, జిల్లా కమిటీ సభ్యులుదండా వెంకటరెడ్డి, జిల్లపల్లి నర్సింహారావు,కొప్పుల రజిత, దేవరం వెంకటరెడ్డి, బెల్లంకొండ సత్యనారాయణ, కందాల శంకర్‌రెడ్డి, పులుసుసత్యం, కొదమగుండ్ల నగేష్, మేకనబోయిన శేఖర్, పల్లె వెంకట్‌రెడ్డి, దుగ్గి బ్రహ్మం, షేక్ యాకూబ్, మిట్ట గడుపుల ముత్యాలు, వట్టెపు సైదులు,చిన్నపంగనర్సయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల హామీలపై ప్రభుత్వాలను నిలదీయండి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి.జహంగీర్

నవతెలంగాణ-భూదాన్‌పోచంపల్లి

ఎన్నికల హామీలనువిస్మరించిన ప్రభుత్వాలను నిలదీయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి . జహంగీర్ పిలుపునిచ్చారు. గురువారం పోచంపల్లి పురపాలక పట్టణ కేంద్రంలో ధనలక్ష్మి ఫంక్షన్ హాల్లో ఆ పార్టీ రాజకీయ శిక్షణా తరగతులను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల ముందు అనేక వాగ్దానాలు ఇచ్చి నేటికీ అమలు చేయలేదన్నారు .బీఆర్ఎస్ ప్రభుత్వం దళితులకు మూడెకరాల భూమి రైతు రుణమాఫీ, గొర్ల పంపిణీ ,దళిత బంధు ,బీసీ బంధు అమలు చేయలేని సంక్షేమ పథకాలనుతో ప్రజలను మభ్యపెట్టి మళ్లీ ఓట్లు దండుకోవాలని చూస్తోందన్నారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం, రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం పేద మధ్యతరగతి ప్రజలను నడ్డి విరిచి కార్పొరేట్ శక్తుల కొమ్ముగాస్తున్నాయన్నారు. వంటగ్యాస్ ధరలు, డీజిల్ పెట్రోలు, నిత్యావసర ధరలు పెరిగి పేద ప్రజలు కడుపునిండా తిండి తినలేని పరిస్థితి దాపురించిందన్నారు. గ్రామస్థాయి నుండి బలోపేతం చేసి ప్రజా పోరాటాలలో ముందుండాలన్నారు .ఆ పార్టీ రాష్ట్ర నాయకులు కొండమడుగు



నరసింహ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాల పేరుతో ప్రజల మభ్యపెట్టడం తప్ప ప్రజలకు చేసిందేమీ లేదన్నారు. గృహలక్ష్మి పథకంలో అర్హులైన వారు కాకుండా ఇష్టం వచ్చినట్లు ఎంపిక చేస్తున్నట్లు విమర్శించారు.గ్రామ సభల ద్వారా ఎంపిక చేయాలని డిమాండ్ చేశారు .ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కార్యదర్శి పగిళ్ల లింగారెడ్డి పార్టీ సీనియర్ నాయకులు గూడూరు అంజిరెడ్డి సింగల్ విండో డైరెక్టర్ అందెల జ్యోతి ప్రసాదం విష్ణు కోట రామచంద్రారెడ్డి మంచాల మధు గూడూరు బుచ్చిరెడ్డి పత్తి బిక్షపతి బాల నరసింహ నెల కంటి జంగయ్య చిలువేరు లాలయ్య పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన

నవతెలంగాణ-చిట్యాలటౌన్

చిట్యాల మున్సిపాలిటీ పరిధిలో గురువారం నకిరేకల్ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య పలు అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించారు. 1 కోటి 40 లక్షల రూపాయలతో నిర్మించిన వైకుంఠ ధామం, వెంకటాపురంలో రూ.20 లక్షలతో నిర్మించనున్న హెల్త్ సబ్ సెంటర్, రూ.10 లక్షలతో చేపట్టనున్న పలు సీసీ రోడ్ల నిర్మాణానికి, శివనేని గూడెంలో రూ. 35 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్, డ్రైనేజిలను ప్రారంభం, చిట్యాల పట్టణ కేంద్రంలో రూ.20 లక్షలతో నిర్మించనున్న ఫోటో, వీడియో గ్రావర్‌ల భవన నిర్మాణానికి ఎమ్మెల్యే శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు



చేశారు. అనంతరం మహిళలకు బతుకమ్మ చీరలు, క్రీడాకారులకు కేసీఆర్ స్పోర్ట్స్ కిట్లను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ కోమటిరెడ్డి చిన్న వెంకట్‌రెడ్డి, మార్కెట్ చైర్మెన్ జడల ఆదిమల్లయ్య, మున్సిపల్ వైస్ చైర్మెన్ కూరెళ్ల లింగస్వామి, పీఏసీఎస్ చైర్మెన్ మెండ సైదులు, పట్టణ అధ్యక్షుడు పొన్నం లక్ష్మయ్య, జిట్టా చంద్రకాంత్, కౌన్సిలర్లు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

గురుకుల విద్యార్థుల సంక్షేమానికి పెద్దపీట

- హుజూర్‌నగర్ ఎమ్మెల్యే సైదిరెడ్డి

నవతెలంగాణ-పాలకవీడు

గురుకుల విద్యార్థుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తూ పెద్దపీట వేసిందని ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి తెలిపారు. గురువారం మండల కేంద్రంలో3.5కోట్లతో నూతనంగా నిర్మించిన కస్తూర్బా గాంధీ బాలికల జూనియర్ కళాశాలను ఆయన ప్రారంభించారు. అనంతరం మండలంలో కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను లబ్దిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రయివేటు విద్యాసంస్థలను తలదన్నేలా , ప్రభుత్వ విద్యాసంస్థల్లో ,గురుకులాల్లో మౌలిక సదుపాయాలు కల్పించడంతో పాటు, పౌష్టిక ఆహారం అందిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అన్నారు. సబ్బండవర్గాల సంక్షేమం కోసం ఎన్నో పథకాలు అమలు చేస్తూ దేశానికే తెలంగాణను రోల్‌మోడల్‌గా తీర్చిదిద్దిన ఘనత తమ ముఖ్యమంత్రి కేసీఆర్ కి దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కిష్టిపాటి అంజిరెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ సత్యనారాయణ రెడ్డి, ఎంఈఓ శత్రు నాయక్, ప్రిన్సిపల్, ఎంపీడీవో వెంకటాచారి, మండల కార్మిక విభాగం అధ్యక్షుడు కత్తి దానయ్య, ఎంపీటీసీ విజయ వెంకట్, రామారావు నాయక్, బోయబోయిన బిక్షం తదితరులు పాల్గొన్నారు.



ఐక్యంగా పోరాడిన అంగన్వాడీలకు జేజేలు

- పోరాటాలకు ఫలితాలు తప్పకుండా ఉంటాయి
- ఆ సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి
- సమ్మె విరమిస్తున్నట్టు సీడీపీఓకు వినతి

నవతెలంగాణ-నల్లగొండకలెక్టరేట్

24 రోజులుగా ఐక్యంగా తమ న్యాయమైన సమస్యల పరిష్కారం కోసం పోరాడి విజయం సాధించిన అంగన్వాడీ



ఉద్యోగులకు విప్లవ జేజేలు అని తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి తెలిపారు. గురువారం దొడ్డి కొమురయ్య భవన్‌లో పోరాడి సాధించిన అంగన్వాడీ ఉద్యోగుల విజయోత్సవ సభ నిర్వహించారు. అంగన్వాడీల విజయం సందర్భంగా స్వీట్లు పంపిణీ చేసుకున్నారు. ఈ సందర్భంగా వీరారెడ్డి మాట్లాడుతూ సమ్మెలో ఉన్నపుడు మాట్లామ అన్న ప్రభుత్వం దిగి వచ్చే విధంగా చేయటం, మనతో 2 సార్లు ప్రభుత్వం చర్చలు జరపటం గొప్ప విజయం అన్నారు. బుధవారం ఆర్థికశాఖ మంత్రి హరీశ్‌రావు, శిశు సంక్షేమశాఖ మంత్రి సత్యవతి రాథోడ్ అధికారులు యూనియన్ నాయకులతో చర్చలు నిర్వహించారన్నారు. పోరాడిన వారికి ఫలితాలు తప్పకుండా ఉంటాయని పైరవీలతో కాదు పోరాటాలతోనే సాధించుకున్న దానిపైన ఆత్మసంతృప్తి ఉంటుందని తెలిపారు. సమావేశం అనంతరం సీడీపీఓ నిర్మలకు సమ్మె విరమించి విధుల్లో చేరుతున్నట్లు వినతిపత్రం అందజేశారు. ఈ సమావేశంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు ఎండి.సలీం, జిల్లా సహాయ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య, జిల్లా కమిటీ సభ్యులు అద్దంకి నరసింహ, తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కే.విజయలక్ష్మి, ప్రాజెక్టు నాయకులు ప్రమీల, సముద్రమ్మ, రేణుక, భారతి, సునంద, లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

మంత్రి ఎర్రబెల్లి వ్యాఖ్యలను ఖండిస్తున్నాం

- మంత్రి వ్యాఖ్యల వెనుక కేసీఆర్ హస్తం
- కేంద్ర ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేస్తాం
- బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎస్.ప్రవీణ్‌కుమార్

నవతెలంగాణ-నకిరేకల్



వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీకి ఓట్లు వేయాలని ఏకగ్రీవంగా తీర్మానం చేసిన గ్రామాలకు అత్యధిక నిధులు కేటయించాలని పంచాయతీరాజ్ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు జిల్లా కలెక్టర్లకు ఆదేశాలివ్వడం అధికార దుర్వినియోగమేనని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఆర్ఎస్.ప్రవీణ్ కుమార్ అన్నారు. గురువారం నకిరేకల్‌లో నిర్వహించిన ఎన్నికల సన్నాహక ర్యాలీలో పాల్గొని ప్రసంగించిన అనంతరం మీడియాతో మాట్లాడారు. మంత్రి వ్యాఖ్యలపై త్వరలోనే కేంద్ర ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు. పంచాయతీరాజ్ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు వ్యాఖ్యల వెనుక ముఖ్యమంత్రి కేసీఆర్ హస్తం ఉన్నట్లు ఆరోపించారు. తక్షణమే ఎన్నికల సంఘం మంత్రిపై చర్యలు తీసుకొని వచ్చే ఎన్నికల్లో పోటీ చేయకుండా నివారించాలన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా అధికార బీఆర్ఎస్ నేతలకు పోలీసులు తొత్తులుగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. ఎన్నికల ముందు కేసీఆర్ ప్రకటించే తాయిళాలకు ప్రజలు మోసపోవద్దన్నారు. ప్రతిపక్ష నేతల ఫోన్లను ప్రభుత్వం ట్యాప్ చేస్తుందన్నారు. నల్లగొండ జిల్లాలో ఫ్లోరైడ్ ప్రాంతాలకు మిషన్ భగీరథ నీళ్ల అందడంలేదన్నారు. బ్రాహ్మణవెల్లెంల ప్రాజెక్టుకు పూర్తిస్థాయిలో భూసేకరణ జరుగలేదన్నారు. మూసీ ప్రాజెక్టు ఆధునీకరణ చేయలేదన్నారు. పిలాయిపల్లి, ధర్మారెడ్డి కాలువలు పట్టించుకోవడంలో పాలకులు విఫలమయ్యారన్నారు. ఉన్నత విద్యావంతురాలైన మేడి ప్రియదర్శినినీ నకిరేకల్‌లో అత్యధిక మెజారిటీతో ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థి మేడి ప్రియదర్శినితో పాటు ఆ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌తోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యం

నవతెలంగాణ-చిలుకూరు

బీఆర్ఎస్‌తోనే తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి చెందిందని కోదాడ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు.గురువారం మండలకేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద బతుకమ్మ దసరా సందర్భంగా మహిళలకు ప్రభుత్వ అందించే చీరలను పంపిణీ



చేశారు.అనంతరం క్రీడాసామగ్రిని పంపిణీ చేసి మాట్లాడారు.తమ పార్టీ అధికారంలోకి వచ్చిన 9 ఏండ్లలో ఏనాడు జరగని అభివృద్ధి కార్యక్రమాలు రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్నాయన్నారు.భారతదేశంలో తెలంగాణ రాష్ట్రం అన్ని రాష్ట్రాలకు దీటుగా ముందు వరుసలో ఉందన్నారు.రాబోవు అసెంబ్లీ ఎన్నికలలో ముఖ్యమంత్రి కేసీఆర్ అద్భుతమైన ప్రణాళికను రూపొందించారని తెలిపారు.అనంతరం పంచాయతీ కార్యదర్శులను గవర్నమెంట్ ఆధీనంలోకి తీసుకున్న సందర్భంగా ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ కోడూరు వెంకటేశ్వర్లు,జిల్లా కోఆప్షన్ సభ్యులు ఎస్‌కె.మౌలానా, రైతు సమన్వయసమితి మండల అధ్యక్షులు దొడ్డ సురేష్,పంచాయతీ కార్యదర్శులు,బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

సీఎం కేసీఆర్ సారథ్యంలోనే అభివృద్ధి సాధ్యం

నవతెలంగాణ-తిరుమలగిరి

తుంగతుర్తి నియోజకవర్గం ప్రగతి పథంలో కొనసాగాలంటే సీఎం కెసిఆర్ సారథ్యంలోనే అభివృద్ధి సాధ్యం అవుతుందని ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్ అన్నారు.గురువారం తిరుమలగిరి మండల కేంద్రంలోని ఎమ్మెల్యే నివాసంలో ఏర్పాటు చేసిన బీసీబంధు చెక్కులు అందజేసి మాట్లాడారు.బీసీలోని కులవృత్తుల వారికి రాష్ట్ర సర్కారు చేస్తున్న లక్ష రూపాయల సాయం దేశానికే ఆదర్శమన్నారు. సీఎం కేసీఆర్ అన్ని వర్గాల ప్రజలకు లబ్ధిచేకూరే విధంగా పథకాలు ప్రవేశపెడుతున్నారని తెలిపారు.అనంతరం నియోజకవర్గంలోని మండలాలు, గ్రామాల వారిగా వెనుకబడిన కులాలు, కుల వృత్తులకు సంబంధించిన 200 మంది బీసీ లబ్దిదారులకు ఒక్కొక్కరికి రూ.లక్ష చొప్పున చెక్కులు అందజేశారు. ఈ కార్యక్రమంలో బీసీ కార్పొరేషన్ ప్రిన్సిపల్ సెక్రెటరీ బుర్ర వెంకటేశం, జెడ్పీ చైర్‌పర్సన్ గుజ్జదీపికాయుగంధర్‌రావు, కార్పొరేషన్‌చైర్మెన్ రవి



కుమార్‌గౌడ్, కే. కిషోర్ గౌడ్, రైతుబంధు సమితి జిల్లా కోఆర్డినేటర్ ఎస్‌ఏ రజాక్, మరియు స్థానిక ప్రజాప్రతినిధులు, మున్సిపల్ చైర్మన్లు, మార్కెట్ చైర్మన్లు, ఎంపీపీలు, జడ్పిటిసిలు, పిఎస్సిఎస్ చైర్మన్లు, సర్పంచులు, ఎంపీటీసీలు, కౌన్సిలర్లు, రైతుబంధు సమితి సభ్యులు, మార్కెట్ డైరెక్టర్లు, మండల పార్టీ అధ్యక్షులు, గ్రంధాలయ చైర్మన్లు, అధికారులు, ప్రజా ప్రతినిధులు, లబ్దిదారులు, నాయకులు పాల్గొన్నారు.

రైతులు ఆయిల్‌ఫామ్‌సాగుపై దృష్టి సారించాలి

నవతెలంగాణ-ఆత్మకూరుఎస్

రైతులు ఆయిల్‌ఫామ్‌సాగుపై దృష్టి సారించాలని జిల్లా ఉద్యాన, పట్టు శాఖ అధికారి శ్రీధర్ అన్నారు.మండలపరిధిలోని ఏపూర్ రైతు వేదికలో ఆయిల్ ఫామ్ సాగుపై గురువారం అవగాహనా సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంట మార్పిడి దిశగా.. వరికి అసలైన ప్రత్యామ్నాయం ఆయిల్‌ఫామ్ సాగు అన్నారు.నీటి వసతి ఉన్న రైతులు ఆయిల్ పామ్ పై దృష్టి సారించాలని కోరారు. మండలంలో పుష్కలంగా నీటి వనరులు ఉన్నాయన్నారు. మంచి సారవంతమైన ఎర్ర నేలలు, ఇసుక నేలలు ఉన్నాయన్నారు.ఆయిల్‌ఫామ్‌ను ఒకసారి వేసుకుంటే 25 నుంచి 30 ఏండ్లపాటు ప్రతినెలా దిగుబడిని ఇచ్చేపంట అన్నారు.పంటకు కోతుల సమస్య ఉండదన్నారు. ప్రకృతి వైపరీత్యాల వల్ల నష్టం జరగదన్నారు. వ్యవసాయ అనుబంధ రంగాలైన గొర్రెల పెంపకం, మేకల పెంపకం, పాడి పరిశ్రమ, నాటు కోళ్ల పెంపకం చేపట్టవచ్చన్నారు.మొదటి నాలుగేండ్లవరకు పంటలుగా కూరగాయలు, పత్తి, మిర్చి, పెసర, మినుములు,బొప్పాయి, అరటి వంటి పంటలు సాగు చేసుకోవచ్చన్నారు.సాగు ఖర్చుల నిమిత్తం ఎకరాకు ఏడాదికి రూ.4200 చొప్పున నాలుగేండ్ల వరకు ప్రభుత్వమే ఇస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి దివ్య,వ్యవసాయ విస్తరణ అధికారి శివమూర్తి,రైతు సమన్వయ సమితి సభ్యులు దామీడి శ్రీనివాస్, కనాల మల్లారెడ్డి, కారింగుల లింగయ్య, దామిడి రాజు,వీరరెడ్డి, మొదలగు రైతులు పాల్గొన్నారు.



రెవెన్యూ డివిజన్ కోసం..

ఆలేరు పట్టణ బంద్ సంపూర్ణం

- స్వచ్ఛందంగా మూసివేసిన దుకాణ సముదాయాలు

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరును రెవెన్యూ డివిజన్‌గా ప్రకటించాలని ప్రభుత్వాన్ని, ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డిని డిమాండ్ చేస్తూ, ఆలేరు రెవెన్యూ డివిజన్ సాధన పోరాట కమిటీ ఆధ్వర్యంలో గురువారం ఆలేరు నియోజకవర్గ కేంద్రంలో బంద్‌ను ఆలేరు ప్రజలు, విద్యార్థి, యువకులు, వాణిజ్య, వ్యాపార వర్గాలు పెద్ద ఎత్తున సంపూర్ణంగా నిర్వహించారు. ఉదయం 6 గంటల నుండి ,సాయంత్రం ఐదు గంటల వరకు బంద్ ను విజయవంతం చేసిన అన్ని వర్గాల ప్రజలకు , న్యూ డివిజన్ సాధారణ కమిటీ సభ్యులు కృతజ్ఞతలు, అభినందనలు తెలియజేశారు.ఈ బంద్ కార్యక్రమంలో ఆలేరు రెవెన్యూ డివిజన్ సాధన పోరాట కమిటీ కన్వీనర్ పసుపునూరి. వీరేశం, సీపీఐ



(ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శులు ఆర్.జనార్ధన్, మామిడాల బిక్షపతి, సీపీఐ(ఎం) జిల్లా నాయకులు మొరిగాడి చంద్రశేఖర్, సీపీఐ ఎంఎల్ జిల్లా కార్యదర్శి, కేమిడి. ఉప్పలయ్య, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చెక్క వెంకటేష్ ,బీఎస్పీ ఆలేరు నియోజకవర్గ ఇన్‌చార్జి, మొరిగాడి శ్రీశైలం, బీసీ సంఘం రాష్ట్ర కార్యదర్శి జూకంటి, ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ ఆలేరు అభివృద్ధి అనేది రెవెన్యూ డివిజన్ నిర్మాణంతో ముడిపడి ఉన్నందున , స్థానిక ఎమ్మెల్యే సునీత రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి త్వరలో జరగబోయే ఎన్నికల నోటిఫికేషన్‌కు ముందే ప్రకటించే విధంగా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఆలేరు నియోజకవర్గ కేంద్రం అభివృద్ధిలో అనంతరమే మిగతా ప్రాంతాల అభివృద్ధిపై దృష్టి కేంద్రీకరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలేరు రెవెన్యూ డివిజన్ సాధన పోరాట కమిటీ నాయకులు బేజాడి. కుమార్, మొరిగాడి రమేష్, పద్మ. సుదర్శన్, కళ్లెపు అడవయ్య, ఇక్కిరి సహదేవ్, తుంగకుమార్, జూకంటి పౌల్, ఘనగాని మల్లేష్, ఎండి.సలీం, బాంబేరవి, బేతి కృష్ణ హరి, బేతి నరసింహులు, తమ్మడి అంజయ్య, వంగాల నరసింహారెడ్డి, చిరబోయిన రాజయ్య, బోడ్డు ఆంజనేయులు , తమ్మడి రమేష్, నమిలి అంజిబాబు, చిరబోయిన కొమరయ్య, గడ్డం నాగరాజు,గడ్డం మంకయ్య, తమ్మడి మినయ్య, సాదుల శ్రీకాంత్, చిఖిలం వెంకటేష్, కొంగరి సాయిరాం, ఎం. సిద్దేశ్వర్, తదితరులు పాల్గొన్నారు.

గ్రామసభల ద్వారా దళితబంధు అర్హులను ఎంపిక చేయాలి

నవతెలంగాణ-పాలకీడు

దళిత బంధు లబ్దిదారుల ఎంపికలో అర్హులైన తమ కుటుంబాలను చేర్చాలని మండలంలోని మేజర్ గ్రామపంచాయతీ బొత్తలపాలెం గ్రామ దళితులు గురువారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) మండల కార్యదర్శి కందగట్ల అనంత ప్రకాష్ మాట్లాడారు. దళిత బంధు అధికార పార్టీ కార్యకర్తలకు, సన్నిహితులకు ఇచ్చుకున్నారన్నారు. అలా కాకుండా ప్రతి గ్రామంలో గ్రామ సభల ద్వారా నిరుపేద దళిత కుటుంబాలను గుర్తించి దళిత బంధు పథకాన్ని వర్తింపజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల నాయకులు మాతంగి ఏసురత్నం, పొదిల అంజి,బత్తల పాలెం గ్రామానికి చెందిన దళితులు ఇరుగు వెంకటేశ్వర్లు, కడప సైదులు, అమరారపు ముత్తయ్య, పొలకట్ల మట్టయ్య, వడ్లమూడి సైదులు, గోల్కొండ సైదులు,పొలకట్ల సుజాత,నాగవెల్లి మార్తమ్మ, కుక్కల జ్యోతి, పొలకట్ల సైదమ్మ పాల్గొన్నారు.

విద్యార్థి వ్యతిరేక విధానాలు అమలుపరిస్తే తిరుగుబాటు తప్పదు



నవతెలంగాణ-భువనగిరి రూరల్

ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఉన్న మహాత్మా గాంధీ యూనివర్సిటీ పరిధిలో చదువుతున్న విద్యార్థులపై విద్యార్థి వ్యతిరేక విధానాలు అమలుపరుస్తూ, ఫీజుల భారాలను మోపుతూ, విద్యార్థులను చదువులకు దూరం చేయాలని చూస్తే తిరుగుబాటు తప్పదని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వనం రాజు అన్నారు. గురువారం భువనగిరి జిల్లా కేంద్రంలోని శ్రీ గాయత్రీ బాలికల జూనియర్ కళాశాలలో ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ, ప్రయివేటు డిగ్రీ, పీజీ కళాశాలలో చదువుతున్న విద్యార్థులు, యాజమాన్యాలు ఎదుర్కొంటున్న సమస్యలపై మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం విధివిధానాలు అనే అంశంపై రౌండ్ టేబుల్ సమావేశం జిల్లా అధ్యక్షులు బుర్రు అనిల్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో విద్యార్థులు, కళాశాల యాజమాన్యాలు, లెక్చరర్లు హాజరై మాట్లాడారు. 2007లో శంకుస్థాపన చేసి 2013లో యూనివర్సిటీ పూర్తిస్థాయిగా అవతరించి సేవలు అందిస్తే అది ఒక వరంగా భావించామని నేడు అది విద్యార్థులకు శాపంగా మారిందన్నారు. యూనివర్సిటీ వస్తే పాలనా సులభతరం అవుతుందనుకుంటే ఆ యూనివర్సిటీ వల్ల పేద విద్యార్థులు చదువుకు దూరమయ్యే పరిస్థితి నెలకొన్నదన్నారు.వెంటనే దోస్త్ విధానం రద్దు చేయాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో జాగృతి కళాశాల ప్రిన్సిపాల్ డా బొజ్జ సూర్యనారాయణ రెడ్డి, ఉమ్మడి జిల్లా ప్రయివేటు డిగ్రీ పీజీ కళాశాల జిల్లా అధ్యక్షులు శ్రీ ఇందు కళాశాల ప్రిన్సిపాల్ డా భాస్కర్ రావు, వెన్నెల కళాశాల విద్యాసంస్థల చైర్మెన్ డా.నిరంజన్ రెడ్డి, బత్తుల శంకరయ్య నలంద డిగ్రీ కళాశాల కరస్పాండెంట్, దరిపల్లి ప్రవీణ్ కుమార్ సాయి కృప డిగ్రీ కళాశాల కరస్పాండెంట్, మహేందర్ రెడ్డి మాతృశ్రీ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్, సత్యం గౌడ్ శ్రీ సంతోష్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్, గుర్రాల మల్లేశం నవభారత్ డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపాల్, శ్రీశైలం ప్రగతి డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్, స్టాన్ఫోర్డ్ ఎంబీఏ కళాశాల ప్రిన్సిపాల్ దాసరి వెంకటేష్, నరేష్ సాయిరాం డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్, ఎస్ఎఫ్ఐ పట్టణ అధ్యక్ష కార్యదర్శులు ఈర్ల రాహుల్, చింతల శివ ,మధు, సత్యం పాల్గొన్నారు.

సీఎం అల్పాహార పథకం ప్రారంభించాలి

నవతెలంగాణ -బొమ్మలరామారం



పాఠశాల విద్యార్థులకు ఉదయం వేళలో అల్పాహారం అందించేందుకు ప్రవేశపెట్టిన ముఖ్యమంత్రి అల్పాహార పథకాన్ని శుక్రవారం ప్రారంభించాలని కలెక్టర్ వినయ్ రెడ్డి కృష్ణ అన్నారు. మండలంలోని మర్యాల జడ్పీ హైస్కూల్ పాఠశాలలో గురువారం పాఠశాలను పరిశీలించారు.ఉదయం 8 గంటల నుండి అల్పాహారం మొదలవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వీరారెడ్డి, డీఈఓ నారాయణరెడ్డి, హెచ్ఎం నిర్మల జ్యోతి, తహసీల్దార్ శ్రీనివాస్ రావు, సర్పంచ్ దామోదర్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధికి ఆకర్షితులై బీఆర్ఎస్‌లోచేరికలు

ఎమ్మెల్యే సైదిరెడ్డి

నవతెలంగాణ-హుజూర్‌నగర్



నియోజకవర్గ పరిధిలో వివిధ మండలాలు గతంలో ఎన్నడూ లేని విధంగా అభివృద్ధి జరుగుతున్న విషయాన్ని గమనిస్తున్న ఇతర పార్టీల నాయకులు అభివృద్ధికి ఆకర్షితులై బీఆర్ఎస్‌లో చేరుతున్నారని ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి అన్నారు.గురువారం పట్నంలోని క్యాంపు కార్యాలయంలో పాలకీడు మండలం బొత్తలపాలెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు అత్తి సత్యనారాయణ అత్తి రామ్మూర్తి శ్రీనివాస్ తదితరులు పార్టీలో చేరగా కండువాలు కప్పి ఆహ్వానించారు. పార్టీలకతీతంగా అభివృద్ధి ఏకైక లక్ష్యంగా పని చేస్తున్నట్టు తెలిపారు.

ఉమ్మడి జిల్లాలో



- ఏడు నియోజకవర్గంలో మహిళలు ఆధిక్యం
- కొత్తగా సుమారు 80 వేల ఓట్లు నమోదు
- తుది జాబితా ప్రకటించిన అధికారులు

28,69,357 మంది ఓటర్లు

నవతెలంగాణ-మిర్యాలగూడ

రెండు నెలల్లో జరగనున్న అసెంబ్లీ ఎన్నికలకు గాను ఎన్నికల అధికారులు ఓటర్ల తుది జాబితాను బుధవారం ప్రకటించారు. ఉమ్మడి నల్గొండ జిల్లాలోని 12 నియోజకవర్గాలలో 28,69,357 మంది ఓటర్లు నమోదైనారు. ఇందులో 14,03,991 మంది పురుషులు, 14,24,871 మహిళ ఓటర్లలున్నారు. అంటే ఉమ్మడి జిల్లాలో 20,880 మంది మహిళ ఓటర్లు పురుషుల కంటే ఎక్కువగా ఉన్నారు. ఆరు నియోజకవర్గాల్లో ఉన్న నల్గొండ జిల్లాలో మొత్తంగా 14,26,480 మంది ఓటర్లు, నాలుగు నియోజకవర్గాలు ఉన్న సూర్యాపేట జిల్లాలో 963777 మంది ఓటర్లు, రెండు నియోజకవర్గాలు ఉన్న యాదాద్రి భువనగిరి జిల్లాలో 4,39,100 మంది ఓటర్లు ఉన్నట్టు అధికారులు ప్రకటించారు. ఉమ్మడి జిల్లాలో అత్యధికంగా 2,48,556 ఓట్లతో తుంగతుర్తి నియోజకవర్గం ఉండగా, 82 ఓట్ల తక్కువతో మునుగోడు నియోజకవర్గంలో 2,48,474 ఓట్లతో రెండవ స్థానంలో ఉన్నది.

మహిళా ఓటర్లే అధికం

ఉమ్మడి నల్గొండ జిల్లాలోని 12 నియోజకవర్గాలలో ప్రకటించిన తుది జాబితాలో మహిళా ఓటర్లు అధికంగా ఉండి మహిళలే పై చేయి గా నిలిచారు. మొత్తంగా 20,880 మంది ఓటర్లు పురుషుల కంటే మహిళలు అధికంగా ఉన్నట్లు అధికారులు ప్రకటించారు ఇందులో నల్గొండ జిల్లాలోని నాగార్జునసాగర్, మిర్యాలగూడ, నల్గొండ, సూర్యాపేట జిల్లాలోని సూర్యాపేట, కోదాడ, హుజూర్‌నగర్ యాదాద్రి భువనగిరి జిల్లాలోని భువనగిరి నియోజకవర్గంలో మహిళా ఓటర్లు అధికంగా ఉన్నారు. ఇందులో హుజూర్నగర్ నియోజకవర్గంలో అత్యధికంగా 5366 మహిళా ఓట్లు అధికంగా ఉన్నాయి. అత్యల్పంగా భువనగిరి నియోజకవర్గంలో 554 ఓట్లు మహిళలు అధికంగా ఉన్నారు.

> ఉమ్మడి నల్గొండ జిల్లాలోని 12 నియోజకవర్గాలలో ప్రకటించిన తుది జాబితాలో28,69,357మంది ఓటర్లు ఉన్నారు. కొత్తగా 80వేల మంది ఓట్లు నమోదు చేసుకున్నారు. ఏడు నియోజకవర్గాల్లో మహిళా ఓటర్లు అధికంగా ఉన్నారు. పురుషులకంటే మహిళలే పై చేయి గా నిలిచారు.

కొత్తగా 80 వేల ఓట్లకు పైగా నమోదు

18 ఏండ్లు నిండిన యువతీ యువకులు కొత్తగా ఓటు నమోదు చేసుకోవాలని ఎన్నికల కమిషన్ ఆదేశించగా బుధవారం నాటికి ఉమ్మడి జిల్లాలో కొత్తగా సుమారు 80వేల ఓట్లు నమోదయ్యాయి. ఈ ఓట్లని 18, 19 వయసు గల వారు మాత్రమే ఓటరుగా నమోదు అయ్యారని అధికారులు పేర్కొంటున్నారు. ఇందులో నల్గొండ జిల్లా నుండి 41 995 మంది, యాదాద్రి భువనగిరి జిల్లా నుండి 14,415 మంది, సూర్యాపేట జిల్లా నుండి సుమారు 25 వేల మంది మొత్తంగా సుమారు 80 వేల మంది ఓట్లు కొత్తగా యువకులు నమోదు చేసుకున్నట్లు తెలిపారు. కాగా ఎన్నికల షెడ్యూల్ విడుదలయ్యాక నామినేషన్ వేసింతవరకు కొత్తగా ఓటు నమోదు చేసుకునే అవకాశం ఉందని అధికారులు పేర్కొంటున్నారు.

జిల్లాల వారిగా ఓట్ల వివరాలు

నల్గొండలో...				
దేవరకొండ	241467	122161	119291	15
సాగర్.	228580	112613	115947	20
మిర్యాలగూడ	225626	111169	114434	23
నల్గొండ	237866	116487	121326	53
మునుగోడు	248474	124473	123996	05
నకిరేకల్.	244467	122021	122442	04
మొత్తం.	14,26,480	7,08,924	7,17436	120
సూర్యాపేట జిల్లాలో				
హుజూర్‌నగర్	242711	118664	124030	17
కోదాడ	237289	116257	121012	15
సూర్యపేట్	235221	115625	119576	17
తుంగతుర్తి.	248556	124826	123722	08
మొత్తం.	9,63,777	4,75,375	4,88,345	57
యాదాద్రి భువనగిరి జిల్లాలో				
భువనగిరి	211362	105404	105958	00
ఆలేరు.	227738	114388	113332	18
మొత్తం	4,39,100	2,19,792	2,19,290	18



సీపీఐ(ఎం) ఎన్నికలకు సిద్ధం

- బీజేపీ పాలనలో దేశం అధోగతి పాలైంది
- ప్రజల హక్కులను కాలరాస్తున్న ప్రభుత్వాలు
- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యవర్గ దర్శి వర్గ సభ్యులుజూలకంటి రంగారెడ్డి

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

సీపీఐ(ఎం) ఎన్నికల్లో పోటీ చేయడానికి సిద్ధమని, కార్యకర్తలను సమయత్తం చేస్తున్నట్టు ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి వెల్లడించారు. స్థానిక దొడ్డి కొమరయ్య భవనంలో సీపీఐ(ఎం) నల్లగొండ నియోజకవర్గస్థాయి సమావేశం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పాలడుగు నాగార్జున అధ్యక్షతన గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా రంగారెడ్డి మాట్లాడుతూ 9 సంవత్సరాల బీజేపీ పాలనలో దేశం అధోగతి పాలయిందన్నారు. దేశంలో ధరలు విపరీతంగా పెరిగాయని, దేశంలో మత ఉన్మాదపు చర్యలకు పాల్పడ్డారని, దేశాన్ని ఆదాని, అంబానీ లాంటి పెట్టుబడిదారులకు ప్రభుత్వ రంగ సంస్థలని ధారాధత్వం చేశారని విమర్శించారు. కార్మిక, రైతు వ్యతిరేక చట్టాలను తీసుకొచ్చి ప్రజల హక్కులను కాల రాశారన్నారు. ప్రజలు పోరాడి సాధించుకున్న హక్కులను బీజేపీ ప్రభుత్వం తుడిచి పెట్టేసిందని ఆరోపించారు. ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేసిందని దేశంలో రెండు పూటలా తిండి తినలేని పరిస్థితులకి పేదలని నెట్టివేసిందని, ఉపాధి హామీ చట్టానికి నిధులు కేటాయించలేదని చెప్పారు. ఏటా రెండు కోట్ల ఉద్యోగాల మాట చెప్పి నిరుద్యోగాన్ని పెంచి పోషించిందన్నారు. దేశంలో భారత రాజ్యాంగాన్ని నిర్వీర్యం చేస్తూ సెక్యులర్ ప్రజాస్వామ్యం పదాలను తొలగించి ప్రశ్నించే వారిపైన దాడులకు ఉసిగొలుపుతుందని చెప్పారు. మూఢనమ్మకాలను ప్రోత్సహిస్తూ శాస్త్రీయ దృక్పథాన్ని తుంగలో తొక్కిందని, డార్విన్ పరిణామ సిద్ధాంతాన్ని తొలగించిందని, జ్యోతిష్యము, మూఢనమ్మకాలు లాంటి పాఠాలలో ప్రవేశపెట్టడం దౌర్భాగ్యస్థితికి నిదర్శనమని తెలిపారు. భారతదేశంలో పత్రిక మీడియా స్వేచ్ఛలను హరించి వేసిందని, అక్రమ దాడులు కొనసాగిస్తూ తమ అధికారాన్ని దుర్వినియోగం చేస్తూ జర్నలిస్టులను జైలుకు పంపడం ఏమిటని ప్రశ్నించారు. వామపక్ష భావజాలం ఉన్న నాయకుల ఇండ్లపై దాడులు చేస్తూ భయభ్రాంతులకు గురిచేస్తున్నారన్నారు. సనాతన ధర్మం పేరా ప్రజలను అణిచి వేయడానికి ఉపయోగపడే చర్యలకు పూనుకుంటుందని అన్నారు. ప్రజలు రాబోయే ఎన్నికలలో బీజేపీ మతోన్మాద పార్టీని చిత్తుచిత్తుగా ఓడించాలని కోరారు. తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయాలని కోరారు. వారం రోజుల్లో ఎన్నికల నోటిఫికేషన్ వేల శిలాఫలకాలు ఏమిటని ప్రశ్నించారు. ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయడంలో విఫలం చెందారని విమర్శించారు. నిరుద్యోగులకు నిరాశ చూపారని ఉద్యోగ నియామకాలలో అసంబద్ధమైన నిర్ణయాల వలన యువత అయోమయానికి గురయ్యారని టీఎస్పీఎస్సీని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని కోరారు. సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి మాట్లాడుతూ నల్లగొండ జిల్లాకు ప్రాణప్రదమైన ఎస్ఎల్బీసీ సొరంగ మార్గానికి నిధులు కేటాయించకపోవడం, దానిని పూర్తి చేయకపోవడం నిర్లక్ష్యానికి మూలమని తెలిపారు. ప్రజల చేతుల్లో ఉన్న భూములను పట్టాలివ్వకుండా ధరణి పేరా తొక్కి పెడుతున్నారన్నారు. ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న పార్టీలకు బుద్ధి చెప్పాలని కోరారు. ఈ సమావేశంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సయ్యద్ హాసీం, పట్టణ కార్యదర్శి ఎండీ. సలీం, జిల్లా కమిటీ సభ్యులు నన్నూరి వెంకటరమణరెడ్డి, దండంపల్లి సత్తయ్య, తుమ్మల పద్మ, మండల కార్యదర్శులు నలుపరాజు సైదులు, మన్నెం బిక్షం, కందుల సైదులు, శ్రీకర్, జిల్లా అంజయ్య, కొండ వెంకన్న, దొండ కృష్ణారెడ్డి, దండంపల్లి సరోజ, బొల్లోజు భారతి, కానుగు లింగస్వామి, యాదయ్య, గాదె నరసింహ, బొల్లు రవీందర్ కుమార్, అద్దంకి నరసింహ పాల్గొన్నారు.

బీడుభూములను సస్యశ్యామలం చేసింది బీఆర్ఎస్సే

- విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి



నవతెలంగాణ-పెన్‌పహాడ్

వందలాది కిలోమీటర్ల నుండి గోదావరి జలాలను తెచ్చి బీడు భూములను ససశ్యామలం చేసింది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి అన్నారు.మండలపరిధిలోని చీదేళ్ల గ్రామంలో మంత్రి నియోజకవర్గ అభివృద్ధి నిధులతో నూతనంగా నిర్మించిన ప్రయాణికుల ప్రాంగణాన్ని ప్రారంభించి, గిడ్డంగుల సంస్థ ఆద్వర్యంలో రూ.9.70 కోట్లతో 10 వేల మెట్రిక్ టన్నుల కెపాసిటీతో నిర్మించనున్న గోదాంకు ఆయన గురువారం శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాళేశ్వరం తొలిఫలితం అందుకుంది పెన్‌పహాడ్ మండలమేనన్నారు.పల్లెప్రగతి ద్వారా గ్రామానికి ఒక ట్రాక్టర్‌తో పాటు శ్మశానవాటిక, పల్లెప్రకృతి వనాలు, డంపింగ్ యార్డులు, హరితహారం, నర్సరీ తదితర పథకాలను ప్రవేశపెట్టడంతో నేడు పల్లెలన్నీ సర్వాంగ సుందరంగా మారాయన్నారు. తెలంగాణ వచ్చాక గ్రామాలన్నీ ఎలా అభివృద్ధి చెందాయో పరిశీలించాలని, పనిచేసే ప్రభుత్వాన్ని ప్రజలు ఆశీర్వదించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ నెమ్మాది భిక్షం, సర్పంచ్ సీతారాంరెడ్డి, పీఏసీఎస్ చైర్మెన్ వెన్న సీతారాంరెడ్డి, నాతాల జానకిరాంరెడ్డి, ఎంపీటీసీ జూలకంటి వెంకటరెడ్డి, రైతు సమన్వయ సమితి కోఆర్డినేటర్, గుజ్జుం అమృతారెడ్డి, గ్రామ అధ్యక్షులు కీర్తి వెంకట్రావు, కీర్తి యలమంచయ్య, వెన్న గోపిరెడ్డి, సుదిరెడ్డి సత్యనారాయణ రెడ్డి, మిరియాల వెంకటేశ్వర్లు, తూముల ఇంద్రసేనారావు, వార్డుసభ్యులు, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



కుంకుడు చెట్టు లిఫ్ట్ నిర్మాణపనుల పరిశీలన

నవతెలంగాణ-పెద్దవూర

మండలం లోని పుల్యాతాండ గ్రామ పరిధిలో కుంకుడు చెట్టు తాండ డిస్ట్రిబ్యూటరి ఏఎంఆర్పీ కాలువ 8, 9 పై నిర్మాణ చేపడుతున్న లిఫ్ట్ పనులను గురువారం ఎమ్మెల్యే నోముల భగత్ పరిశీలించారు. ఈసందర్భంగా అయన పనుల పురోగతిపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. మరో వారం రోజుల్లో లిఫ్ట్ పనులు పూర్తిచేసి కాలువ చివరి భూముల వరకు సాగు నీరు అందించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు సాదం సపంత్ కుమార్, కర్ణ బ్రహ్మారెడ్డి, పాక్స్ చైర్మెన్ గుంటుక వెంకట్‌రెడ్డి, మండల అధ్యక్షులు జటవత్ రవినాయక్, పిడిగం నాగయ్య, మండల అధ్యక్షుడు గజ్జల లింగారెడ్డి, పాక్స్ వైస్ చైర్మెన్ గజ్జల శ్రీనివాస్ రెడ్డి, నియోజకవర్గ అధ్యక్షుడు కేతావత్ బిక్ష నాయక్, మండల కో -ఆప్షన్ మెంబర్ ఎస్‌కే.భషీర్, మార్కెట్ డైరెక్టర్ రమావత్ రాజేష్, ఆర్గనైజేషన్ సెక్రటరీ శ్రీకర్ నాయక్, సర్పంచ్ చంద్ లాల్, ఎంపీటీసీ బాలు పాల్గొన్నారు.

మెనూ ప్రకారం అల్పాహారం అందించాలి



- స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ వీరారెడ్డి

నవతెలంగాణ-వలిగొండ

మెనూ ప్రకారం విద్యార్థులకు అల్పాహారం అందించాలని జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జి.వీరారెడ్డి అధికారులకు సూచించారు. గురువారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించారు. 6వతేదీ నుండి ప్రారంభించే 'ముఖ్యమంత్రి అల్పాహార పథకం'ఏర్పాట్లను పరిశీలించారు. మెనూ ప్రకారం విద్యార్థులకు అల్పాహారం పరిశుభ్రంగా, వేడిగా అందించాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ఏర్పాటు చేస్తున్న మధ్యాహ్న భోజనం మెనూను పరిశీలించారు. కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి నారాయణరెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి సునంద, మండల విద్యాశాఖ అధికారులు నాగవర్ధనరెడ్డి, శ్రీధర్, ఉపాధ్యాయులు ఉన్నారు.

సార్వత్రిక ఎన్నికలను ప్రజాస్వామ్యబద్ధంగా నిర్వహించాలి

- బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఆర్ఎస్.ప్రవీణ్‌కుమార్



నవతెలంగాణ-చౌటుప్పల్

త్వరలో జరిగే సార్వత్రిక ఎన్నికలను ప్రజాస్వామ్యబద్ధంగా నిర్వహించాలని బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఆర్ఎస్.ప్రవీణ్‌కుమార్ అన్నారు. గురువారం చౌటుప్పల్ పట్టణకేంద్రంలో మునుగోడు నియోజకవర్గం నుండి వివిధ పార్టీలకు చెందిన 100 మంది బీఎస్పీలో చేరారు. వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పట్టణంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటుచేస్తామని హామీ ఇచ్చిన ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి ఇంతవరకు డిగ్రీ కళాశాలను ఏర్పాటుచేయలేదని విమర్శించారు. అసెంబ్లీలో మునుగోడు సమస్యలను ఎమ్మెల్యే ఏనాడూ ప్రస్తావించలేదన్నారు. మునుగోడు ఎన్నికల్లో ఈ సారి ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ ప్రజలు కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డిని ఓడించడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ రాష్ట్ర మహిళా కన్వీనర్ నర్ర నిర్మల, మునుగోడు నియోజకవర్గ ఇన్‌చార్జి ఆందోజు శంకరాచారి, నాయకులు పూదరి సైదులు, ఏర్పుల అర్జున్, పల్లె లింగస్వామి, కత్తుల పద్మ మస్కు నర్సింహా, కత్తుల నర్సింహా, కత్తుల పరమేశ్, వెంకటయ్య, శంకర్, సుక్క బుగ్గరాములు, ప్రమీల, తగరం సుభాశ్‌చంద్రబోస్, ప్రభుదాస్, శివాజీ, రమేశ్, దానయ్య పాల్గొన్నారు.



చందుపట్ల సింగిల్ విండో బ్యాంకు చైర్మెన్‌గా ఎలిమినేటి మల్లారెడ్డి

నవతెలంగాణ- భువనగిరిరూరల్

భువనగిరి మండలంలోని చందుపట్ల సింగిల్ విండో బ్యాంకు చైర్మెన్‌గా గౌస్ నగర్ గ్రామానికి చెందిన ఎలిమినేటి మల్లారెడ్డి గురువారం ప్రమాణస్వీకారం చేశారు. గత చైర్మెన్ మందడి లక్ష్మి నరసింహ రెడ్డి గతంలోని ఎలాంటి కమిటీ మీటింగ్ సమావేశాలు నిర్వహించకుండా ఇష్టానుసారంగా నగదు రూపంలో డబ్బులను తీసుకెళ్లాడని తెలిపారు. ఓ పెట్రోల్ బంక్ కును ఏర్పాటు చేస్తానని ఏకంగా 28 లక్షల రూపాయల నగదును తీసుకున్నట్లు ఆరోపణలు రావడంతో వైస్ చైర్మెన్, కమిటీ సభ్యులు డైరెక్టర్లు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు. గతంలో అతనిని తొలగిస్తూ ఉత్తర్వులు జారీ చేసిన కాంగ్రెస్ పార్టీ ఎంపీ కోమటిరెడ్డి అనుచరుడు కావడంతో తిరిగి పదవిలో కొనసాగే విధంగా పై అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. ఆ ఉత్తర్వులను సవాల్ చేస్తూ కమిషనర్ ఆఫ్ రిజిస్టర్ కు వైస్ చైర్మెన్‌ఎలిమినేటి మల్లారెడ్డి ఫిర్యాదు చేశారు. చైర్మెన్ లక్ష్మీ నరసింహ రెడ్డి ఆడిట్లో పూర్తిగా అవినీతికి పాల్పడినట్లు, నిర్ధారణ కావడమే కాకుండా రెండు కోట్ల రూపాయలకు పైగా అవినీతి జరిగినట్లు గుర్తించి అతన్ని పదవి నుండి సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. నూతన చైర్మెన్‌గా వైస్‌చైర్మెన్ మల్లారెడ్డికి బాధ్యతలు అప్పగించారు.

బహుజనుల రాజ్యాధికారం కోసం పోరాడిన పాపన్నగౌడ్

నవతెలంగాణ-తుంగతుర్తి



పీడితులు, బహుజనులు ఏకమై పోరాడితే రాజ్యాధికారం సాధించవచ్చునని నిరూపించిన సామాన్యుడు,గొప్ప సామాజిక బహుజన విప్లవకారుడు బహుజన పోరాట యోధులు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని తుంగతుర్తి శాసనసభ్యులు డాక్టర్ గాదరి కిషోర్‌కుమార్ అన్నారు.గురువారం మండల కేంద్రంలో సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ విగ్రహాన్ని ఆవిష్కరించి మాట్లాడారు.ఆధిపత్య అగ్రకుల పాలకులు, బహుజనులను అణగదొక్కుతున్న 17వ శతాబ్దంలోనే, స్వీయ సైన్యంతో దక్కన్‌పై బహుజనుల సంక్షేమ బాధ్యత తీసుకొని, తొలి బహుజన రాజ్యస్థాపన చేసిన గొప్ప వీరుడు తొలి బహుజన రాజు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అనంతరం గీత కార్మికులకు శిష్యులు రద్దుచేసి కల్లు కాంపౌండ్ల పునరుద్ధరణ చేపట్టడం జరిగిందన్నారు.త్వరలో గీత కార్మికులకు హెల్త్ కార్డులతో పాటు సేఫ్టీ మోకులు అందించనున్నట్లు తెలిపారు. గౌడ సొసైటీ భవనానికి తన వంతుగా 15 లక్షల రూపాయలు ఇచ్చామని ,మరో 10 లక్షలు ఎంపీ నిధుల నుండి మంజూరు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ చైర్‌పర్సన్ దీపికాయుగంధర్‌రావు, జిల్లా అధ్యక్షులు రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్య యాదవ్, బీసీ కార్పొరేషన్ కమిషనర్ బుర్ర వెంకటేష్, బీసీ కార్పొరేషన్ మెంబర్ కోతి కిషోర్‌గౌడ్, గీత సొసైటీ కార్పొరేషన్ చైర్మెన్ పల్లె రవికుమార్, రాష్ట్ర నాయకులు యుగంధర్‌రావు, వైస్‌చైర్మెన్ వెంకట్‌నారాయణగౌడ్ పాల్గొన్నారు.

ఉప ఎన్నికలో ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తాం

- పలు అభివృద్ధి పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే ప్రభాకర్‌రెడ్డి

నవతెలంగాణ-నాంపల్లి



మునుగోడు ఉప ఎన్నికల సందర్భంగా ఇచ్చిన ప్రతి హామీని కచ్చితంగా నెరవేరుస్తామని మునుగోడు శాసనసభ్యులు కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి తెలిపారు. గురువారం నాంపల్లి మండలంలోని పలు గ్రామాలలో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసి ఆయన మాట్లాడారు. గట్లమల్లేపల్లి నుండి తుమ్మలపల్లి గ్రామానికి 2.6 కిలోమీటర్ల బీటీ రోడ్డు నిర్మాణానికి రెండు కోట్ల 34 లక్షల రూపాయలు, కేతపల్లి నుండి తిరుమలగిరి వరకు 1.8 కిలోమీటర్ల బీటీ రోడ్డు నిర్మాణానికి ఒక కోటి 62 లక్షల రూపాయలు, కొండమల్లేపల్లి పిడబ్ల్యుడి రోడ్డు నుండి బండ తిమ్మాపురం వరకు 1.5 కిలోమీటర్ల బీటి రోడ్డు నిర్మాణానికి ఒక కోటి 35 లక్షలు సీఆర్ఆర్ నిధులు, సుంకిశాల గ్రామ పంచాయతి భవన నిర్మాణానికి 20 లక్షల రూపాయలు ఎంజీఎన్ఆర్ఇజిఎస్ నిధులు, చల్లవానికుంట గ్రామపంచాయతీ నుండి కలమందబావి తాండ వరకు రెండు కిలోమీటర్లకు ఒక కోటి 40 లక్షల రూపాయలు ఎస్టీఎస్‌డీఎఫ్ నిధుల నుండి మంజూరైన బీటీ రోడ్డు నిర్మాణ పనులకు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి కొబ్బరికాయలు కొట్టి శంకుస్థాపనలు చేశారు. ఈ కార్యక్రమాలలో నాంపల్లి ఎంపీపీ ఏడుదొడ్ల శ్వేత, మండల రైతు బంధు సమితి కన్వీనర్ ఏడుదొడ్ల రవీందర్‌రెడ్డి, ఆయా గ్రామాల సర్పంచులు నాగులవంచ శ్రీలత నరేందర్ రావు, కోరె హేమలత యాదయ్య, అందుగుల కవిత యాదయ్య, రాపోతు దేవేంద్ర సత్యనారాయణ, భాషిపాక రాములు, రేవల్లి సుధాకర్, బల్గూరి విష్ణువర్ధన్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి కె.శేషు కుమార్, పంచాయతీరాజ్ ఏఈ సతీష్ రెడ్డి, మాల్ మార్కెట్ డైరెక్టర్లు నడింపల్లి యాదయ్య కడారి శ్రీశైలం, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు గుమ్మడపు నరసింహారావు, బీఆర్ఎస్ పార్టీ మండల అధికార ప్రతినిధి పోగుల వెంకట్ రెడ్డి, మండల ఎస్టీ సెల్ అధ్యక్షుడు సభావత్ సర్దార్ నాయక్, మండల యూత్ అధ్యక్షులు బత్తుల విజయ్, రాజమల్లు, గణేష్, గౌరు కిరణ్, ఎదుళ్ళ యాదగిరి, పెరికేటి జగన్, చంద్రమౌళి, కాశీమల్ల జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన

•పాల్గొన్న మండలి చైర్మెన్ గుత్తా, ఎమ్మెల్యే భాస్కర్‌రావు

నవతెలంగాణ-మాడుగులపల్లి

మండల పరిధిలో గల కుక్కడం, గుండ్రవానిగూడెం, సీత్య తండా, బొమ్మకల్లు, కల్వలపాలెం, ఆగా మోత్కూర్, చిరుమర్తి, పాములపాడు గ్రామాలలో ప్రభుత్వం ప్రవేశపెట్టిన పలు అభివృద్ధి కార్యక్రమాలను గురువారం శాసన మండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి ఎమ్మెల్యే నల్లమోతు భాస్కరరావుతో కలిసి ప్రారంభించారు. గ్రామాల ప్రజలు, మహిళలు కోలాట బృందాలతో వారి ఘనంగా ఆహ్వానించారు. బొమ్మకల్, చిరుమర్తి గ్రామాలలో నీటిపారుదల, ఆయకట్టు శాఖల ద్వారా మంజూరై నూతనంగా నిర్మించబడిన చెక్ డ్యామ్లను ప్రారంభించారు. కుక్కడం నుండి పూసలపాడు వరకు, సీత్యా తండాలో నూతన బిటి రోడ్డు పనులు, ఎత్తిపోతల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. తదనంతరం పాములపాడులో పంచాయతీరాజ్ నిధుల నుండి మంజూరైన పది లక్షల రూపాయలతో నిర్మితమైన డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కమ్యూనిటీ హాలును ఎమ్మెల్యే ప్రారంభించి మాట్లాడారు. తెలంగాణ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను దృష్టిలో పెట్టుకొని పలు పార్టీల నుండి కార్యకర్తలు



మా పార్టీలోకి చేరుతున్నారని అలా చేరిన వారిని సాదరంగా ఆహ్వానించి ఎమ్మెల్యే వారికి పార్టీ కండువా కప్పి స్వాగతం పలికారు. అనంతరం దసరా పండుగ కానుకగా ఆడపడుచులకు బతుకమ్మ చీరల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎం.పి.పి పోకల శ్రీవిద్య రాజు,జిల్లా కో ఆప్షన్ సభ్యులు మోసిన్ అలీ, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు నిమ్మల నవీన్ రెడ్డి, మండల పార్టీ అద్యక్షులు పాలుట్ల బాబయ్య,ఆర్డీవో చెన్నయ్య, ఎంపీడీవో జితేందర్ రెడ్డి, పిఆర్‌ఏ ఈ నరేష్ కుమార్, ఐబి డి ఈ జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

3వ రోజు కొనసాగిన 104 ఉద్యోగుల సమ్మె

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

జిల్లా వ్యాప్తంగా 104 వాహనాల్లో పనిచేసే కాంట్రాక్టు ఉద్యోగులు వారి న్యాయమైన డిమాండ్ పరిష్కరించాలంటూ ఈనెల మూడో తేదీ నుండి జిల్లా వైద్యాధికారి కార్యాలయం ముందు నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. గురువారం మూడో రోజు చేరుకున్న నిరసన కార్యక్రమంలో పలువురు వారికి సంఘీభావం తెలిపి మాట్లాడారు. తమ డిమాండ్లను ఆమోదించే వరకు సమ్మెను కొనసాగించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు 104 ఉద్యోగులు పాల్గొన్నారు.

అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన

నవతెలంగాణ-చిట్యాల

చిట్యాల మండలం వనిపాకల, తాళ్ల వెల్లంల, చిన్న కాపర్తి, పేరేపెల్లి, గుండ్రంపల్లి గ్రామాలలో గురువారం నకిరేకల్లు ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అభివృద్ధి కార్యక్రమాలు సీసీ రోడ్ల నిర్మాణ పనులకు, కమ్యూనిటీ హాల్‌లకు, హెల్త్ సబ్ సెంటర్లకు, బీటీ రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపనలు చేశారు. అనంతరం బతుకమ్మ చీరల పంపిణీ, క్రీడా సామాగ్రిని పంపిణీ చేసి మాట్లాడారు. సంక్షేమ పథకాలు , గ్రామాలలో అభివృద్ధి కొనసాగాలంటే బీఆర్ఎస్ పార్టీని గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి సుంకరి ధనమ్మ యాదగిరిగౌడ్, ఎంపీపీ కొలను సునీత వెంకటేష్‌గౌడ్, చిట్యాల మార్కెట్ చైర్మన్ జడల ఆది మల్లయ్య, గ్రామాల సర్పంచులు మేడి లింగమ్మ నరసింహ, వాణి శ్రీనివాస్, రత్నం పుష్ప నరసింహ, వీసం బాబు, మరి జలంధర్‌రెడ్డి, ఎంపీటీసీలు దేవరపల్లి సత్తిరెడ్డి, అంజమ్మ స్వామి, తదితరులు పాల్గొన్నారు.

అసత్యపు ఆరోపణలు చేస్తే సహించం

నవతెలంగాణ-మిర్యాలగూడ

అసత్యపు ఆరోపణలు చేస్తే ఊరుకోబోమని డీసీసీ అధ్యక్షులు శంకర్‌నాయక్ హెచ్చరించారు. గురువారం స్థానిక రాజీవ్ భవన్‌లో ఆయన విలేకరులతో మాట్లాడారు. నియోజకవర్గంలో ఆయా మండలాలు బ్లాక్ కాంగ్రెస్ కమిటీలను పీసీసీ అనుమతితోనే నియమించామని తెలిపారు. కావాలని కొందరు సోషల్ మీడియా వేదికగా తనపై మాజీ మంత్రి జానారెడ్డిపై అసత్యపు ఆరోపణలు చేస్తూ అవమాన పరుస్తున్నారని కంట తడి పెట్టారు. అక్రమాస్తుల సంపాదించాలని బీఆర్ఎస్ పార్టీకి ఏజెంట్‌గా వ్యవహరిస్తున్నారంటూ కావాలని సోషల్ మీడియాలో ప్రచారం చేస్తున్నారన్నారని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీకి గత 30 సంవత్సరాలుగా సేవలందిస్తున్నానని పుట్టినప్పటి నుండి ఇప్పటివరకు కాంగ్రెస్ పార్టీలోనే ఉన్నానని పదవిలో ఉన్నా లేకపోయినా పార్టీ అధికారంలో ఉన్న లేకపోయినా పార్టీ అభివృద్ధి కోసం కృషి చేస్తున్నట్టు తెలిపారు. ఈ సమావేశంలో టీపీసీసీ నాయకులు చిరుమరి కృష్ణయ్య, రామలింగయ్య యాదవ్, మహిళ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు గోపగాని మాధవి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తలకొప్పుల సైదులు, పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ పొదిల వెంకన్న, వివిధ మండల కాంగ్రెస్ అధ్యక్షులు మాలి కాంతరెడ్డి బస్మయ్యగౌడ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు బక్కరెడ్డి, ఎం.ఏ.సలీం తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణలో పర్యటించనున్న బాలకృష్ణ

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్



తెలుగుదేశం పార్టీ పొలిటిబ్యూరో సభ్యులు నందమూరి బాలకృష్ణ త్వరలో తెలంగాణ రాష్ట్రంలో పర్యటించనున్నట్లు పార్లమెంట్ నియోజకవర్గ అధ్యక్షులు కసిరెడ్డి శేఖర్‌రెడ్డి తెలిపారు. గురువారం హైదరాబాద్‌లోని ఎన్టీఆర్ భవన్‌లో పొలిట్ బ్యూరో సభ్యుల సమావేశం నిర్వహించిన కార్యక్రమంలో బాలకృష్ణను కలిశారు. తెలుగుదేశం పార్టీ వారు ధర్నాలు, రాస్తారోకోలు చేయకూడదు అని చెప్పి నేడు ఎన్టీఆర్ చేసిన అభివృద్ధి పనులు గుర్తు చేసి ఆయనను పొగుడుతున్నారని తెలిపారు. తెలుగుదేశం పార్టీ 119 స్థానాల్లో పోటీచేసి బీఆర్ఎస్‌ను ఓడించడం ఖాయమన్నారు. బాలకృష్ణ, నల్గొండ పార్లమెంట్‌లోని 7 నియోజకవర్గాల్లో పర్యటిస్తారని తెలిపారు.

వ్యక్తి దారుణ హత్య

నవతెలంగాణ-భువనగిరి రూరల్



ఓ వ్యక్తి దారుణంగా హత్యకు గురైన ఘటన భువనగిరి మండల పరిధిలోని తుక్కాపురం గ్రామంలో గురువారం ఉదయం చోటు చేసుకుంది.స్థానికులు, రూరల్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం తుక్కాపురం గ్రామానికి చెందిన సైకోగా భావిస్తున్న రాసాల రాజమల్లుకు , గుంటి బస్వయ్య (65) పక్క పక్క ఇళ్లలోనే ఉంటూ జీవనం కొనసాగిస్తున్నారు.వీరి మధ్య రెండు మూడురోజులుగా వివాదం చోటు చేసుకొంది.తన ఇంటి ముందు నుంచి గొర్రెలను తరలిస్తూ వాకిలి పాడు చేస్తున్నాడని,కంకరను తన వైపు నెట్టి వేయడంతో ఇదేమిటని ప్రశ్నించడంతో గత మూడు రోజుల నుండి మాటకు మాట పెరిగి క్షణిక ఆవేశంతో పక్కనే ఉన్న పారతో వెంటనే అతనిపై దాడి చేయగా ఆ దాడిలో బస్వయ్య తలకు బలమైన గాయమై అక్కడికక్కడే కుప్పకూలి పోయి అక్కడికక్కడే మృతి చెందగా, అతనికి అడ్డు వచ్చిన అతని భార్య తిరుపతమ్మ పైనా దాడి చేయడంతో తీవ్ర గాయాలయ్యాయి. చికిత్స నిమిత్తం ఈమెను వెంటనే జిల్లా ప్రభుత్వ సుపత్రిలో ప్రథమ చికిత్స నిర్వహించగా పరిస్థితి విషమించడంతో హైదరాబాద్ ప్రయివేటు ఆసుపత్రికి తరలించారని కుటుంబ సభ్యులు తెలిపారు. రాజమల్లు సైకోగా గ్రామస్తులు చెబుతున్నారు.గత పదేళ్ల క్రితం అతని భార్యను గొడ్డలితో దాడి చేసి తీవ్రంగా గాయపరిచిన ఘటనలో జైలుకు వెళ్లి వచ్చాడని గ్రామస్తులు తెలిపారు .జైలు నుంచి వచ్చిన తర్వాత కొంత కాలం బాగానే ఉన్నా తిరిగి మరో ఘటనలో హంతకుడిగా మారాడు. ఇలాంటి వ్యక్తులు జనావాసంలో ఉండడం సరికాదంటున్నారు . ఏసీపీ వెంకట్ రెడ్డి, సీఐ సత్యనారాయణ ఘటనా స్థలానికి చేరుకొని పరిస్థితిని పరిశీలించారు . నిందితుడు రాజమల్లును అదుపులోకి తీసుకోని క్లూస్ టీంను పిలిపించి ఆధారాలు పోలీసులు ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు సత్యనారాయణ తెలిపారు.నిందితుడిని అరెస్టు చేసి రిమాండ్కు పంపుతున్నట్లు సీఐ తెలిపారు.

వికలాంగుల సమాజానికి ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి చేసింది ఏమీ లేదు

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్



నల్లగొండ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి వికలాంగుల సమాజానికి ఆయన చేసింది ఏమీ లేదని కాంగ్రెస్ పార్టీ వికలాంగుల విభాగం రాష్ట్ర చైర్మన్ ముత్తినేని వీరయ్య వర్మ విమర్శించారు. గురువారం నల్గొండలోని భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డిపై కంచర్ల భూపాల్ రెడ్డి చేస్తున్న వ్యాఖ్యలను ఆయన తీవ్రంగా ఖండించారు. ఎన్నో అభివృద్ధి సంక్షేమ పథకాలను తీసుకువచ్చిన ఘనత కోమటిరెడ్డి వెంకటరెడ్డికే దక్కుతుందని అన్నారు. వికలాంగుడిని అని చెప్పుకుంటున్న కంచర్ల భూపాల్ రెడ్డి అధికారి పార్టీలో ఉండి వికలాంగుల సంక్షేమ కోసం ఆయన ఎన్నడూ పాటుపడింది లేదన్నారు. నిరంతరం పేద ప్రజల సంక్షేమం కోసం పాటుపడే వ్యక్తి కోమటిరెడ్డి వెంకటరెడ్డిపై ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి ఆరోపణలు చేయడం సిగ్గుచేటు అన్నారు. ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డిపై ఎమ్మెల్యే కంచర్ల చేస్తున్న అసత్య ఆరోపణలు మానుకోవాలని సూచించారు. లేనిపక్షంలో తగిన గుణపాఠం తప్పదని హెచ్చరించారు. ఈ విలేకరుల సమావేశంలో జిహెచ్ఎంసి వికలాంగుల విభాగం అధ్యక్షుడు దేశగాని సతీష్ గౌడ్, నల్గొండ జిల్లా అధ్యక్షులు లతీఫ్, ప్రధాన కార్యదర్శి శేఖర్ పాల్గొన్నారు.



అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

నల్లగొండ శాసనసభ్యులు కంచర్ల భూపాల్‌రెడ్డి గురువారం కనగల్ మండలంల్లో పర్యటించి పలు అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రారంభించారు. కనగల్ మండలం బుడమర్లపల్లి, ఏం గౌరారం లో 20 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన నూతన గ్రామపంచాయతీ భవనాలను ప్రారంభించారు. అనంతరం స్పోర్ట్స్ కిట్స్ గృహలక్ష్మి లబ్ధిదారుల కు ప్రొసీడింగ్స్, బతుకమ్మ చీరలు పంపిణీ చేశారు. కనగల్ లో 15 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన నూతన గ్రంథాలయ భవనాన్ని జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు రేగట్ట మల్లికార్జున్‌రెడ్డితో కలిసి ప్రారంభించారు. అవసరం అయితే మరిన్ని నిధులు కేటాయిస్తామని తెలియజేశారు. అనంతరం కనగల్ మండల కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో గృహలక్ష్మి దారులకు మండలంలోని ప్రతి గ్రామం నుండి కొంతమందికి ప్రొసీడింగ్స్ అందజేశారు. వివిధ గ్రామాలకు స్పోర్ట్స్ కిడ్స్ అందజేసి బతుకమ్మ చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన ఆయా సభలలో ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కనగల్ ఎంపీపీ కరీం పాషా, జడ్పిటిసి చిట్ల వెంకటేశం, సింగిల్ విండో చైర్మన్ వంగాల సహదేవరెడ్డి, దోటి శ్రీనివాస్, గోన రవీందర్రావు మండల పార్టీ అధ్యక్షులు అయిత గోని యాదయ్య, వైస్ ఎంపీపీ రామగిరి శ్రీధర్ రావు, మండల పార్టీ కార్యదర్శి, జొన్నలగడ్డ శేఖర్ రెడ్డి, స్థానిక ఎంపిటిసి పాలకూరి యాదయ్య,సర్పంచులు, కారింగుల జానయ్య, తదితరులు పాల్గొన్నారు.

'మునుగోడుని మున్సిపాలిటీగా ఏర్పాటు చేయాలి'

నవతెలంగాణ-మునుగోడు

మునుగోడు మండలం నియోజవర్గ కేంద్రానికి అర్హత ఉంది కానీ.. రెవిన్యూ డివిజన్‌కు అర్హత లేదా అని మునుగోడు సాధన సమితి సభ్యులు, మునుగోడు సర్పంచ్ మిర్యాల వెంకన్న, మునుగోడు గ్రామపంచాయతీ కో ఆప్షన్ నెంబర్ పాలకూరి నరసింహ గౌడ్, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు సురిగిన నరసింహగౌడ్ ప్రశ్నించారు. గురువారం మునుగోడు నియోజవర్గ హక్కుల సాధన సమితి, అఖిలపక్షం ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద పెద్ద ఎత్తున రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా సాధన సమితి నాయకులు మాట్లాడుతూ అర్హతలు కలిగిన మునుగోడు మండలాన్ని మున్సిపాలిటీగా ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ పోలగొని సత్యం, విష్ణువర్ధన్‌రెడ్డి, పాల్వాయి చెన్నారెడ్డి, మక్కిన అప్పారావు, జిట్టగొని యాదయ్య, బొడ్డు యాదయ్య, పందుల భాస్కర్, యాసరాని శ్రీను, పందుల సురేష్, ఎండి. అన్వర్, యాస రాణి దినేష్, కాటం వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

సామాజిక తనిఖీలో అవకతవకలు ఉండకూడదు

నవతెలంగాణ-పెద్దవూర

మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం 12వ విడత సామాజిక తనిఖీలో భాగంగా గురువారం ఉదయం 10 గంటలకు స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయావరణంలో ప్రజా వేదిక కార్యక్రమం నిర్వహించారు. డీఆర్‌డీఏ పీడి కాలిందినీదేవి ఆధ్వర్యంలో 26 గ్రామ పంచాయతీలకు సంబంధించి ఏఏ పనులు చేపట్టడం జరిగిందో, ఎంతెంత ఖర్చు చేశారో వివరంగా ప్రతి పనికి సంబంధించిన నివేదికలు చదివి వినిపించారు. 2019-నుండి 2023 మార్చి వరకు పనులు చేపట్టినట్లు ప్రజా వేదిక సందర్భంగా తెలియజేశారు. ఇందులో దాదాపు ఐదు కోట్ల రూపాయల వరకు గుర్తించిన పనులపై ఖర్చు చేసినట్లు వారు సభ వేదిక మీదుగా ప్రజలకు, ప్రజా ప్రతినిధుల సమక్షంలో తెలిపారు. ఈ సందర్భంగా డ్వామ పీడీ టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు, మేట్లు, విషయంలో అసహనం వ్యక్తం చేశారు. మస్టర్ల విషయంలో సక్రమంగా లేకపోతే ఇబ్బందులు ఎదుర్కోక తప్పదని వారిని హెచ్చరించారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో మండల వ్యాప్తంగా జరిగిన పనులపై ఆరా తీశారు. అదేవిధంగా ఎక్కడైతే పనులు జరిగాయో ఆ పనుల వద్ద పనులకు సంబంధించిన నేమ్ బోర్డులు, ఏమయ్యాయి అని ఆయన ఉపాధి సిబ్బందిని నిలదీశారు. పద్ధతులు మార్చుకోకపోతే చర్యలు తప్పవని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ రమేష్ దీన దయాళ్, ఏపీడీ ఉపేందర్‌రెడ్డి, నాగయ్య, ఎస్ఆర్పీ గంగరాజు, కార్యదర్శులు, టీఏలు తదితరులు పాల్గొన్నారు.

బతుకమ్మ చీరలు పంపిణీ

నవతెలంగాణ-నాంపల్లి

మండలంలోని గట్లమల్లేపల్లి, కేతపల్లి, బండ తిమ్మాపురం, సుంకిశాల, చల్లవానికుంట గ్రామాలలో గురువారం మునుగోడు శాసనసభ్యులు కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి మహిళలకు బతుకమ్మ చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం మహిళల అభివృద్ధి కోసం అనేక సంక్షేమ పథకాలను చేపట్టి మహిళా సంక్షేమానికి పెద్దపీట వేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో నాంపల్లి ఎంపీపీ ఏడుదొడ్ల శ్వేత, మండల రైతు బంధు సమితి కన్వీనర్ ఏడుదొడ్ల రవీందర్ రెడ్డి, ఆయా గ్రామాల సర్పంచులు నాగులవంచ శ్రీలత నరేందర్‌రావు, కోరె హేమలత యాదయ్య, అందుగుల కవిత యాదయ్య, రాపోతు దేవేంద్ర సత్యనారాయణ, భాషిపాక రాములు, రేవల్లి సుధాకర్, బల్గూరి విష్ణువర్ధన్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి కే.శేషుకుమార్, పంచాయతీరాజ్ ఏఈ సతీష్‌రెడ్డి, మాల్ మార్కెట్ డైరెక్టర్లు నడింపల్లి యాదయ్య, కడారి శ్రీశైలం, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు గుమ్మడపు నరసింహారావు, బీఆర్ఎస్ పార్టీ మండల అధికార ప్రతినిధి పోగుల వెంకట్ రెడ్డి పాల్గొన్నారు.



పోలీసుల సమక్షంలో అంత్యక్రియలు

నవతెలంగాణ-మర్రిగూడ

మర్రిగూడ మండలం లెంకలపల్లి గ్రామంలో గురువారం గ్రామపంచాయతీ యూనియన్ మాజీ మండల అధ్యక్షులు తిప్పర్తి లింగయ్య అంతక్రియలలో గొడవ వాతావరణం నెలకొనడంతో చివరకు పోలీసుల సమక్షంలో నిర్వహించారు.గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం లెంకలపల్లి గ్రామానికి చెందిన తిప్పర్తి లింగయ్య జయమ్మ దంపతులకు సంతానం లేని కారణంగా జయమ్మ తన చెల్లెలు కూతురును పెంచి పెద్ద చేసి గత రెండు సంవత్సరాల క్రితం వివాహం చేయడం జరిగింది.కాగా గత మూడు నెలలుగా తిప్పర్తి లింగయ్య అనారోగ్యంతో బాధపడుతూ పలు ఆసుపత్రులలో చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందారు.సాదుకున్న కూతురు చేత తలకొరివి పెట్టించి అంత్యక్రియలు నిర్వహిస్తానని జయమ్మ చెప్పడంతో దానికి కుల పెద్దలు అంగీకరించలేదు.కూతురుకు వివాహమై ఒక ఊరికి ఇచ్చారు కనుక సాదుకున్న కూతురుతో కాకుండా లింగయ్య చిన్నాన్న అయిన తిప్పర్తి ప్రకాశంతో తలకొరివి పెట్టించి అంత్యక్రియలు నిర్వహిస్తే బాగుంటుందని కులస్తులు,గ్రామస్తులు లింగయ్య భార్యకు నచ్చ చెప్పారు.దానికి ఆమె అంగీకరించలేదు.దాంతో కాసేపు గొడవ వాతావరణం నెలకొన్నది. చివరకు పోలీసులు జోక్యం చేసుకొని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసుల సమక్షంలో జయమ్మ అభిప్రాయం మేరకు గురువారం రాత్రి అంతక్రియలు నిర్వహించారు.

ప్రయివేట్ స్కూల్స్‌పై చర్యలు తీసుకోవాలి

నవతెలంగాణ-మిర్యాలగూడ

జిల్లాలోని అన్ని ప్రయివేటు, కార్పొరేటర్ స్కూల్‌లపై చర్యలు తీసుకోవాలని ఎన్ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షులు మహమ్మద్ అలీ డిమాండ్ చేశారు. గురువారం డీఈవో బిక్షపతికి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని ప్రయివేట్ పాఠశాలలు పదో తరగతి విద్యార్థులకు ఐసీఎస్సీ, ఒలంపియాడ్, ఐఐటీ టాప్ ర్యాంకుల పేరుతో చదువు మీద అధిక ఒత్తడి తీసుకొచ్చి విద్యార్థులను మానసిక ఇబ్బందులు గురిచేస్తున్నారని ఆరోపించారు. కార్పొరేట్ పాఠశాలలైన శ్రీ చైతన్య, నారాయణ, ఎస్ఆర్‌డీజీ పాఠశాలలు సెలవు దినాలో కూడా తరుగుతు నిర్వహించి విద్యార్థులను ఇబ్బంది గురి చేస్తున్నారన్నారు. ఉదయం 6 గంటల నుండి రాత్రి 7 గంటల వరకు తరగతులు నిర్వహిస్తూ మానసిక ఇబ్బందులు పెడుతున్నారన్నారు. విద్యాధికారులు స్పందించి విద్యార్థులపై ఒత్తిడి తీసుకు వస్తున్న పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని కోరారు.

ఓట్ల కోసం గడిలో కూర్చొని పథకాల కూర్పు

అడుగడుగునా ఆంక్షలు విధిస్తే ఊరుకునేది లేదు

నవతెలంగాణ-నకిరేకల్

ముఖ్యమంత్రి కేసీఆర్ ఓట్ల కోసం గడీల్లో కూర్చుని పథకాల కూర్పు చేస్తున్నాడని బిఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పట్టణంలో గురువారం సాయంత్రం లక్ష్మీనారాయణ రెడ్డి ఫంక్షన్ హాల్ లో బీఎస్పీ అభ్యర్థి మేడి ప్రియదర్శిని ఆధ్వర్యంలో నీలి గర్జన బహిరంగ సభ జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ పోలీసులను తొత్తులుగా చేసుకొని అడుగడుగునా ఆంక్షలు విధిస్తూ ఇబ్బందులకు గురి చేస్తున్నాడని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారం ఎవరికి శాశ్వతం కాదని, ప్రజల ముందు అందరూ సమానులేనన్నారు. ఏ ప్రజలు అయితే ప్రభుత్వాన్ని ఎన్నుకున్నారో ప్రభుత్వంలో బాధపడుతున్న ప్రజలే ముఖ్యమంత్రి తో పాటు ఆయన కుటుంబాన్ని జైల్లో పెట్టబోతున్నారని పేర్కొన్నారు. పోలీసుల అండతో ఎన్నికల్లో అధికార పార్టీ రిగ్గింగ్ చేసి గెలవాలని కుయుక్తులు పన్నుతుందన్నారు. కెసిఆర్ కుటుంబం తెలంగాణలో భూములను కబ్జా చేస్తూ నియంత పాలన కొనసాగిస్తుందని ప విమర్శించారు సూర్యాపేట లో వట్టే జానయ్యను చంపించేందుకు మంత్రి జగదీష్ రెడ్డి కోటి రూపాయలు సుఫారీ ఇచ్చారని ఆరోపించారు నకిరేకల్ పట్టణంలో బీఎస్పీ నీలి గర్జన సభ నిర్వహించకుండా మంత్రి ఎమ్మెల్యే అడ్డుకునే ప్రయత్నం చేశారని తెలిపారు. నకిరేకల్ నియోజకవర్గ బీఎస్పీ అభ్యర్థి మేడి ప్రియదర్శిని మాట్లాడుతూ అభివృద్ధి కోసమే పార్టీ మారానని చెప్పుతున్న ఎమ్మెల్యే ఆయన చేసిన అభివృద్ధిపై బహిరంగ చర్చకు సిద్ధమా అని ఆమె ప్రశ్నించారు. బీసీ ఎస్సీ ఎస్టీ ముస్లిం మైనార్టీ అగ్రవర్ణ పేదలంతా ఏకం కావాలని ఆమె పిలుపునిచ్చారు ఈ సభలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కందికంటి విజయ్ రాష్ట్ర కార్యదర్శులు బొడ్డు కిరణ్ నర్రా నిర్మల జిల్లా అధ్యక్షులు సైదులు జిల్లా ఇన్చార్జి అనిల్ నియోజకవర్గ కన్వీనర్ మహిళా కన్వీనర్లు గద్దపాటి రమేష్ మర్రి శోభతో పాటు నియోజకవర్గంలోని నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

7నుండి సంఘం శరణం గచ్చామి నాటక ప్రదర్శన

నవ తెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

జిల్లా షెడ్యూలు కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జీవిత చరిత్ర, లక్ష్యాలపై అభ్యుదయ ఆర్ట్స్ అకాడమీ హైదరాబాద్ వారిచే సంఘం శరణం గచ్చామి అనే ఉచిత నాటక ప్రదర్శన ఈనెల 7 నుండి ప్రదర్శించబడుతుందని జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ అధికారి శ్రీనివాస్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈనెల 7వ తేదీన సాయంత్రం ఐదు గంటలకు మిర్యాలగూడలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో,8వ తేదీన సాయంత్రం ఐదు గంటలకు జిల్లా కేంద్రంలోని టీఎన్జీఓఎస్ భవనంలో, 9వ తేదీన నకిరేకల్ లోని సువర్ణ ఫంక్షన్ హాల్ లో సాయంత్రం 5 గంటలకు, 10వ తేదీన దేవరకొండలో సాయంత్రం 5 గంటలకు సాయి శివ ఫంక్షన్ హాల్ లో నాటక ప్రదర్శన ప్రదర్శించబడుతుందని పేర్కొన్నారు.కార్యక్రమాలను సంబంధిత ఎమ్మెల్యేలు ప్రారంభిస్తారని, విద్యార్థులు, అన్ని వర్గాల ప్రజలు, ప్రజా ప్రతినిధులు, దళిత సంఘాల నాయకులు, ఉద్యోగులు నాటక ప్రదర్శనను వీక్షించాలని కోరారు.

నేటి నుండి ప్రభుత్వ పాఠశాలలో అల్పాహార పథకం అమలు

- డీఈఓ స్వయంగా పర్యవేక్షించాలి
- ఎటువంటి నిర్లక్ష్యం జరిగినా అధికారులపై చర్యలు
- కలెక్టర్ కర్ణన్



నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు నేటి నుండి ముఖ్యమంత్రి అల్పాహార పథకాన్ని అమలుచేస్తున్నట్లు, అన్ని నియోజకవర్గాల్లో విజయవంతంగా ఏర్పాట్లను చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులను అర్.వి.కర్ణన్ ఆదేశించారు. గురువారం కలెక్టర్ అదనపు కలెక్టర్ లు హేమంత్ కేశవ్ పాటిల్,జె.శ్రీనివాస్, నియోజకవర్గ ప్రత్యేక అధికారులు,అర్.డి. ఓ.లు,పౌర సరూరాల అధికారులు,ఎం.ఈ. ఓ.ల తో. విద్యార్థుల సంఖ్య, చేపడుతున్న అల్పాహారం, తదితర ఏర్పాట్ల పై టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించి అధికారులకు కలెక్టర్ సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఆరు నియోజక వర్గం లలో ఎంపిక చేసిన పాఠశాలల్లో ప్రారంభించేందుకు ఎటువంటి లోటు పాట్లు లేకుండా ఏర్పాటు చేయాలని ఆయన ఆదేశించారు. జిల్లాలో నల్గొండ నియోజక వర్గం లో నల్గొండ పట్టణం పద్మ నగర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల లో,మిర్యాలగూడ నియోజక వర్గం మిర్యాలగూడ షాబు నగర్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల లో,దేవరకొండ నియోజకవర్గం లో దేవరకొండ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల లో,నాగార్జున సాగర్ నియోజక వర్గం లో అనుముల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల లో,ముసు గోడ్ నియోజక వర్గం లో చండూర్ మండలం బంగారి గడ్డ జడ్.పి.ఉన్నత పాఠశాల లో,నకిరేకల్ నియోజక వర్గం లో నకిరేకల్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల(బాలికల) లో ప్రారంభించ నున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం కు ఎం.ఎల్. ఏ.లు,ఎం.ఎల్.సి.లు,స్థానిక ప్రజా ప్రతినిధులను ఆహ్వానించాలని ఆదేశించారు. డీఈవో స్వయంగా పథకం అమలు తీరును పర్యవేక్షించాలని సూచించారు. ఈ పథకం అమలులో ఎటువంటి నిర్లక్ష్యం వహించినా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

కొనసాగుతున్న జిల్లా ఏర్పాటు సమ్మె

నవతెలంగాణ-మిర్యాలగూడ

మిర్యాలగూడ జిల్లా ఏర్పాటు ఉద్యమంలో భాగంగా మిర్యాలగూడ జిల్లా సాధన సమితి ఆధ్వర్యంలో మిర్యాలగూడలోని ఎన్టీఆర్ మున్సిపల్ కాంప్లెక్స్ వద్ద ఏర్పాటు చేసిన నిరవధిక నిరాహార దీక్షలు గురువారం ఐదవ రోజుకు చేరుకుంది. దీక్షలో ప్రత్యేకంగా బీజేపీ నాయకులు కూర్చోగా బిజేపి రాష్ట కార్యవర్గ సభ్యులు సాధినేని శ్రీనివాస్‌రావు, ప్రముఖ జ్యోతీ హాస్పిటల్ అధినేత ముప్వ రామారావులు ప్రారంభించారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడారు. జిల్లా ఏర్పాటు ఉద్యమంలో ఛైర్మెన్, ఎమ్మేల్యే ముందుండి జిల్లా సాధనకు పాటు పడాలన్నారు. దీక్షలకు టీడీపీ పట్టణ కన్వీనర్ శ్రీనివాస్, జిల్లా బిసి సంఘం పార్లమెంట్ వెంకటేశ్వర్లు, రాష్ట మైనార్టీ సెల్ ఉపాధ్యక్షులు నసీరుద్దీన్ బాబా, నియోజక వర్గ అధికార ప్రతినిధి గందం సత్యనారాయణ, మాల మహానాడుజిల్లా ఉపాధ్యక్షులు జోసెఫ్, సామజిక తెలంగాణ ప్రధాన కార్యదర్శి దాసరాజు జయరాజు, దశరథ్ నాయక్, డాక్టర్ రాజు తదితరులు పాల్గొనగా దీక్షలో సత్య ప్రసాద్, శేఖర్, వెంకటేశ్వర్లు రామచంద్రారెడ్డి,రవి కుమార్, రాజీరెడ్డి కూర్చోగా బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు మహేష్, లైట్ మోటర్ వెహికల్ డ్రైవర్స్ అసోసియేషన్ నాయకులు గోప,రాంబాబు నాయక్, పట్టేటి వెంకన్న,వసీం, అజ్గార్అలీ,శ్రీనివాస్, సంఘీభావం తెలిపారు.



అందరి భద్రతే మా లక్ష్యం

ట్రాఫిక్ సిఐ డానియల్

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

ప్రయాణికుల భద్రత కోసం జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు నల్గొండ పట్టణ పరిధిలోని ఆటో లో ప్రయాణిస్తున్న మహిళల రక్షణకై అత్యవసర సమయాల్లో, రాత్రి, పగటిపూట ప్రయాణాల్లో ఆటోలు, క్యాబ్లో ప్రయాణించే వారు భద్రతకు భరోసా కల్పించేందుకు ఆధునిక సాంకేతికతను ఉపయోగిస్తూ మీ భద్రతే మా లక్ష్యం అనే నినాదం తో (సేఫ్ ఆటో) మొబైల్ అప్లికేషన్ ను గురువారం ట్రాఫిక్ సిఐ డానియల్ ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ జిల్లా పోలీస్ పరిధిలో ప్రయాణికులు ముఖ్యంగా మహిళలు సురక్షితంగా, పూర్తి రక్షణ తో ప్రయాణించేందుకు ఈ యాప్ ను ఆవిష్కరించడం జరిగిందని ఆపద సమయంలో సద్వినియోగం చేసుకొని జరగబోయే ప్రమాదాలు నివారించవచ్చని, ప్రయాణ సమయాల్లో ఆకతాయిగా వ్యవహరించే డ్రైవర్ల ఆటకట్టించేందుకు నల్లగొండ జిల్లా పోలీస్ పరిధిలో వాహనాలకు క్యూ ఆర్ తో కూడిన యూనిక్ నెంబర్స్ ఏర్పాటు చేసినట్టు తెలిపారు. ఆటోలకు క్యూఆర్ కోడ్‌తో మహిళల భద్రతకు భరోసా కలుగుతుందని తెలిపారు. .క్యూఆర్ కోడ్‌ను ఆటోవాలాలు పక్కాగా వినియోగించేలా చర్యల్ని తీసుకోవడం జరుగుతుందని,ఆటో నంబరుతో పాటు వాహన చోదకుడికి సంబంధించిన పూర్తి వివరాలను అనుసంధానించిన క్యూఆర్ కోడ్‌ను అందచేయడం జరిగిందని పేర్కొన్నారు.

సాగర్ల సత్తయ్యకు అభినందనలు

నవతెలంగాణ-చండూర్

తెలుగు భాష ఉపాధ్యాయుడు, కవి, రచయిత,పరిశోధకుడు సాగర్ల సత్తయ్య కాకతీయ టీవీ విశ్వవిద్యాలయం నుండి డాక్టరేట్ పొందిన సందర్భంగా చండూరు సాహితీ మేఖల సంస్థ పక్షాన అభినందనలు తెలిపారు. నల్లగొండ జిల్లా సాహితీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటూ, తెలుగు భాష అభివృద్ధికి పాటుపడుతున్న ఆయన కృషికి ఈ డాక్టరేటు ఒక కలికితురాయి వంటిదని చండూరు సాహితీ మేఖల వ్యవహర్త మద్దోజు సుధీర్ బాబు పేర్కొన్నారు.

మృతుల కుటుంబాలకు పరామర్శ

నవతెలంగాణ-నకిరేకల్

నకిరేకల్ పట్టణంలోని 16వ వార్డుకు చెందిన ఉయ్యాల లింగయ్య, ప్రముఖ వ్యాపారి కందగట్ల రామన్న మాతృమూర్తి సునందమ్మ అనారోగ్యంతో మృతి చెందారు. గురువారం టీపీసీసీ రాష్ట్ర మాజీ కార్యనిర్వాహక కార్యదర్శి దైద రవీందర్ మృతదేహాలను సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన వెంట మాజీ సింగిల్ విండో చైర్మెన్ గార్లపాటి రవీందర్‌రెడ్డి, నాయకులు ఎండీ. యూసుఫ్, చనగోని రాజశేఖర్‌గౌడ్, వంటెపాక ప్రసాద్, నల్లగొండ మహేష్ , సురేష్, పందిరి సతీష్ ఉన్నారు.

ఘనంగా బోనాల పండుగ

నవతెలంగాణ-నకిరేకల్

మండలంలోని చందుపట్ల గ్రామంలో గురువారం ముత్యాలమ్మ బోనాల పండుగ అంగరంగ వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా ఎంపీపీ బాచుపల్లి శ్రీదేవి గంగాధర్ రావు ఘనంగా పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు కొమ్ము వెంకటేశం, నర్సింగ్ వెంకటేశం, మాజీ ఎంపిటిసిలు గోనె నరసింహరావు, ఎంపీటీసీ ఇమ్మాడపాక లక్ష్మి, వివేకానంద యువజన మండలి ప్రతినిధులు, గ్రామస్తులు, భక్తులు పాల్గొన్నారు.

అన్న తమ్ముళ్లకు పోలీసు ఉద్యోగం...

నవతెలంగాణ-రామన్నపేట

రామన్నపేట మండల కేంద్రానికి చెందిన ఇద్దరు అన్నదమ్ములకు కానిస్టేబుల్ ఫలితాలలో పోలీసు ఉద్యోగాలు సాధించారు. ఐతరాజు శ్రీనివాస్ సంతోష దంపతుల కుమారులు ఐతరాజు ప్రణీత్ కుమార్, ఐతరాజు పృథ్వీరాజ్ లతో పాటు ముగ్గురు, వెల్లంకి గ్రామం నుంచి ఏడుగురు, పల్లివాడ గ్రామంలో ముగ్గురు, మునిపంపుల లో ముగ్గురు దుబ్బాకలో ఐదుగురు పోలీసు ఉద్యోగాలు సాధించారు. ఉద్యోగాలు సాధించడం పట్ల తల్లిదండ్రులు తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు.

వివాహిత అదృశ్యం

నవతెలంగాణ-త్రిపురారం



వివాహిత అదృశ్యమైన ఘటన గురువారం మండల కేంద్రంలో వెలుగులోకి వచ్చింది. త్రిపురారం ఎస్సై వీర శేఖర్ తెలిపిన వివరాల ప్రకారం మండల కేంద్రానికి చెందినహబీబ్ పాషా భార్య మల్లికాబి(29) బుధవారం మధ్యాహ్నం సమయంలో భర్త ఇంట్లో నిద్రిస్తుండగా అతను నిద్రలేచేసరికి భార్య కనిపించకపోవడంతో వెతకగా భార్య తాను చనిపోతున్నట్టు వ్రాసిన సూసైడ్ నోట్ దొరికిందని, ఆ సూసైడ్ నోట్ తీసుకుని వెంటనే పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఆమె అనవాళ్ల ఐదు అడుగుల ఎత్తుతో చామన చాయ రంగుతో ఇంట్లో నుండి వెళ్లిపోయేటప్పుడు బుర్కా ధరించి ఉందని తెలిపారు. భర్త హబీబ్ పాషా ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ కైకూరి వీరశేఖర్ తెలిపారు. ఆమె ఆచూకీ తెలిసినవారు 8712670196 కు సమాచారం ఇవ్వాలని కోరారు.